మిషన్ భగీరథ కార్మికుల సమ్మె తాత్కాలిక వాయిదా

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మిషన్ భగీరథ కార్మికుల సమ్మె తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జేఏసీ నాయకులు ప్రకటించారు. మంగళవారం ఎల్అండ్‌టి మేనేజర్ భానుప్రకాష్‌తో జరిగిన చర్చల్లో 12 ముఖ్యమైన డిమాండ్లు ఆయన దృష్టికి తేగా కొన్నింటిని అంగీకరించడంతో సమ్మె విరమిస్తున్నట్లు కార్మికులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగీరథ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించడానికి యాజమాన్యం ఒప్పుకుందన్నారు. దీంతో పాటు కార్మికుల వర్గీకరణ చేసి వేతనాలు ఇవ్వడం, గుర్తింపు కార్డులు మంజూరు, బోనస్, వారంలో ఒకరోజు సెలవు, 8గంటల డ్యూటీ, ఎక్స్‌గ్రేషియా, సమ్మె కాలంలో వేతనాలు, యూనిఫామ్ అందజేత, జీవో నెంబర్ 60 అమలు, తొలగించిన కార్మికులను తిరిగి తీసుకోవడం లాంటి డిమాండ్లపై చర్చించినట్లు తెలిపారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని, దాని ఆధారంగా సమ్మె తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో డిమాండ్లు పరిష్కరించకుంటే మరోసారి సమ్మె చేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అల్లూరి లోకేష్, దుర్గం లింగయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజేందర్, నాయకులు తిరుపతి, సురేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

నమస్తే తెలుగు దినపత్రిక

1

ఆదిలాబాద్

బుధవారం | సెప్టెంబర్ 20, 2023 | www.navatelangana.com

అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

తాండూర్ : పారిశుధ్య పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ రాహుల్ హెచ్చరించారు. కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెగడపల్లి గ్రామాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో గ్రామంలోని పరిసరాలను, డ్రైనేజీలను పరిశీలించారు. డ్రైనేజీలో మురుగునీరు నిలిచి ఉండడం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ఆదాయం ఉన్న పంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్రైనేజీలనుఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. పలు ఇండ్లను సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఆయన వెంట ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ వేణుగోపాల్, కార్యదర్శి లక్ష్మణ్ ఉన్నారు.



ప్రేమించమని వెంటపడ్డాడు.. కాదన్నందుకు చంపేశాడు..



సిర్పూర్(టి) : అతనికి పెళ్లై ఇద్దరు పిల్లలు. యువతిని ప్రేమించమని ఆరు నెలల నుండి వెంటపడుతూ వచ్చాడు. కాదన్నందుకు బలవంతంగా పురుగులమందు తాగించాడు. కుటుంబసభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్లగా ఏమీ ఎరగనట్టుగా వారి వెంట వెళ్లాడు. ఈ ఘటన మంగళవారం జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని వెంకట్రావ్‌పేట్ గ్రామానికి చెందిన బూదె దీప(19) ఇంటర్ పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటోంది. అదే గ్రామానికి చెందిన దందిరె కమలాకర్ ఆరు నెలల నుండి ప్రేమించామని, పెళ్లి చేసుకుంటానని వేధిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం యువతి ఇంట్లో ఎవరూ లేనిది గమనించి ప్రేమించాలని బలవంత పెట్టాడు. చేయిచేసుకున్నాడు. యువతి నిరాకరించడంతో పశువుల కొట్టంలో ఉన్న పురుగులమందును బలవంతంగా తాగించాడు. దీప కాపాడమని గట్టిగా కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి మోటార్‌సైకిల్‌పై ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం కాగజ్‌నగర్, మంచిర్యాలకు తరలించారు. అక్కడి నుండి కరీంనగర్ పెద్దాసుపత్రికి తీసుకెళ్లారు. అయినా ఫలితం లేక సోమవారం మృతి చెందింది. కమలాకర్ అనుమానం రాకుండా కుటుంబసభ్యుల వెంట సిర్పూర్, కాగజ్‌నగర్, మంచిర్యాల ఆస్పత్రులకు వెళ్లాడు. యువతి అన్న బూదె రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సాదిక్‌పాషా, ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు.

ఉచిత కంటి శిబిరాలకు స్పందన



కాగజ్‌నగర్ రూరల్: పట్టణంలోని కిమ్స్ మల్టీస్పెషలిటీ ఆస్పత్రి, ప్రజా లైఫ్‌కేర్ ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కొత్తపల్లి వెంకటలక్ష్మీ - చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితం కంటి పరీక్షలకు 20 మంది హాజరయ్యారు. ఏడుగురికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేయిస్తామని తెలిపారు. ప్రజాబంధు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పాల్వాయి హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 15 మందిని పరీక్షించగా నలుగురికి ఆపరేషన్ అవసరమని, విడతల వారీగా ఆపరేషన్ నిర్వహిస్తామని హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ వసి, గోపి పాల్గొన్నారు.

12క్వింటళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కాసిపేట: 12క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ గంగారాం తెలిపారు. మందమర్రికి చెందిన దుదాని బాదల్‌సింగ్ పీడీఎస్ బియ్యాన్ని ముత్యంపల్లికి చెందిన దుర్గం శంకర్ వద్ద కొనుక్కొని ట్రాలీలో తీసుకొస్తుండగా పట్టుకున్నారు. బాదల్‌సింగ్, దుర్గం శంకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ప్రధానోపాధ్యాయులకు సన్మానం

కాసిపేట: మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు నూతనంగా బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరస్వామికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల బొకేలు ఇచ్చి శాలువా కప్పి స్వాగతించారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను పాఠశాల స్థితిగతులు, సమస్యల గూర్చి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, క్రమశిక్షణ అలవర్చుకొని చక్కగా చదువుకోవాలని సూచించారు. ఫోన్‌కు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండ శాంకరి, కృష్ణగోపాల్, మాధవి లత, అర్చన, విద్యార్థులు పాల్గొన్నారు.

నిమజ్జన సమయంలో సంయమనం పాటించాలి

నవతెలంగాణ-దిలావర్‌పూర్

గణపతి నిమజ్జన సమయంలో సంయమనం పాటించి, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ పెద్దలు సహకరించాలని నిర్మల్ రూరల్ సిఐ శ్రీనివాస్ అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం మత పెద్దలు, వీడీసీ సభ్యులు, నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. నియమ, నిబంధనలు పాటించాలని, సామరస్య పూర్వకంగా, శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ యాసిర్ అరాఫత్, బీఆర్ఎస్ నాయకులు పాల్దె అనిల్ కుమార్, మత పెద్దలు, వీడీసీ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు క్లర్క్ విధానాన్ని రద్దు చేయాలి

కాసిపేట: సింగరేణిలో కాంట్రాక్టు క్లర్క్ విధానాన్ని రద్దు చేయాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకటస్వామి, సహాయ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, నాయకులు నాగేశ్వరరావు, పద్మ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సింగరేణిలో రిటైర్డ్ క్లార్కులను మళ్లీ కాంట్రాక్టు పద్ధతులలో సింగరేణి కార్యాలయాలలో తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం ప్రయత్నంలో భాగంగా సర్క్యులర్ రిలీజ్ చేయడం జరిగిందని, ఈ విషయంపై గుర్తింపు సంఘం మాట్లాడకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కాంట్రాక్టు క్లర్కులను రద్దు చేయాలని బుధవారం అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీల ధరించి తమ నిరసనను తెలియజేయాలని కోరారు.

ఉచిత పశు చికిత్స శిబిరం

హాజీపూర్: మండలంలోని కర్ణమామిడి గోపాలమిత్ర సెంటర్ పరిధిలోని పడ్తనపల్లి గ్రామంలో పశుసంవర్ధక, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ చికిత్స అవగాహన శిబిరం (ఫెర్టిలిటి క్యాంపు)ను నిర్వహించారు. 13 గేదె జాతి పశువులు, 17 ఆవులకు ఉచిత గర్భకోశ చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. 16దూడలకు నట్టల మందులు వేశారు. 48 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోళ్ల శ్రీనివాస్, మండల పశు వైద్యాధికారిని శాంతిరేఖ, గోపాలమిత్ర జిల్లా సూపర్‌వైజర్ రవి, గోపాలమిత్ర రవి, సిబ్బంది నారాయణ పాల్గొన్నారు.

వినాయక మండపాలకు ఉచిత ఆన్‌లైన్ నమోదు

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు పోలీస్ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి ఉచిత సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా కేంద్రంలోని చిరు కమ్యూనికేషన్ యజమాని చిరంజీవి తెలిపారు. ఆన్‌లైన్ నమోదులో భాగంగా జిల్లా కేంద్రంలోని పలు వినాయక మండపం యజమానులు సెంటర్‌ను సందర్శించి ఆన్‌లైన్ చేయించారు. ఈ సందర్భంగా వారికి ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ప్రతినిధి ప్రణయ్ పాల్గొన్నారు.

అతివకు అందలం..!

- చట్టసభల్లో మహిళా రిజర్వేషన్‌తో ప్రయోజనం
- ఉమ్మడి జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో వారే అధికం
- మిగితా వాటిలోనూ పురుషులతో సమానంగా ఓట్లు
- 2028 అసెంబ్లీ ఎన్నికల్లో అమలుకానున్న రిజర్వేషన్లు
- పెరగనున్న మహిళా ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం

అవనిలో సగం..ఆకాశంలో సగమే కాదు..చట్టసభల్లోనూ వారికి అదే స్థాయిలో ప్రాతినిధ్యం లభించనుంది. కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడంతో ఆమోదం లభించనుంది. దీంతో అధికారికంగా 33శాతం మంది మహిళలు అధికారికంగా చట్టసభల్లో అడుగుపెట్టనున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టాలని పార్టీలు, ప్రజాసంఘాలు అనేక ఏండ్ల నుంచి పోరాడుతుండగా.. తాజాగా ఈ బిల్లు చట్టం రూపం దాల్చనుంది. శాసనసభ, పార్లమెంటు స్థానాలకు వర్తించే ఈ బిల్లు రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం కాకుండా 2028లో జరిగే అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు వర్తించనుంది. ఇదిలా ఉండగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు ఉండగా ఇందులో కచ్చితంగా మూడు నుంచి నాలుగు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాల్సి ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఓటర్ల సంఖ్య పరంగానూ మూడు నియోజకవర్గాల్లో అతివలే అధికంగా ఉండగా..మిగితా వాటిలో ఇంచుమించు పురుషులతో సమానంగా మహిళా ఓటర్లు ఉన్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఇన్నాండ్లు చట్టసభల్లో పరిమిత సంఖ్యలోనే ఉన్న మహిళలు 2028లో జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నాటికి చట్టసభల్లో అధికారికంగా వారి ప్రాతినిధ్యం పెరగనుంది. ప్రస్తుతం ఆయా పార్టీలు బలమైన మహిళా నాయకులు ఉన్న చోట్ల మాత్రమే టికెట్లు కేటాయిస్తున్నాయి. రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటున్న వారే చట్టసభల్లో అడుగుపెడుతున్నారు. తాజా బిల్లు చట్టం రూపం దాల్చిన తర్వాత దేశవ్యాప్తంగా 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. ఇక మన రాష్ట్రానికి వస్తే 119 శాసనసభ నియోజకవర్గాల్లో 39 నుంచి 40సీట్లు అతివలకే కేటాయించాల్సి ఉంటుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిగణనలోకి తీసుకుంటే 3 నుంచి 4సీట్లు వారికి తప్పనిసరిగా కేటాయించనున్నారు. దీంతో రాజకీయాల్లో మహిళల పాత్ర మరింత కీలకం కానుంది.

మూడింటిలో వారిదే హవా..!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు ఉండగా రెండు పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. శాసనసభ స్థానాల్లో బోథ్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళల ఓట్లే అధికంగా ఉన్నాయి. నిర్మల్ నియోజకవర్గంలో కేవలం రెండు వేల ఓట్లే పురుషుల కంటే తక్కువగా ఉన్నాయి. మిగితా ఆరింటిలోనూ పురుషుల ఓట్లతో ఇంచుమించు సమాన స్థాయిలో మహిళల ఓట్లు ఉన్నాయి. దీంతో ఈ బిల్లు అమలైతే అతివల ఓటర్ల ఆధారంగా రిజర్వేషన్లు కేటాయిస్తే ఆయా స్థానాలు రాబోవు రోజుల్లో కచ్చితంగా మహిళలకే కేటాయించాల్సి ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆయా నియోజకవర్గాల్లో ఖానాపూర్ మినహా మిగితా రెండు చోట్ల పురుషులే ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోపక్క రెండు ఎంపీ స్థానాలు ఉండగా ఇందులో ఒక స్థానం మహిళకు కేటాయించే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.



నియోజకవర్గం	పురుషులు	మహిళలు	మొత్తం
సిర్పూర్	109349	107902	217260
ఆసిఫాబాద్	107128	106847	213 991
చెన్నూర్	89176	88443	177628
బెల్లంపల్లి	81345	80550	161908
మంచిర్యాల	125609	124829	250458
ఆదిలాబాద్	112888	116120	229015
బోథ్	100052	104421	204476
ఖానాపూర్	103222	106490	209725
నిర్మల్	112612	124706	237332
ముథోల్	115000	120840	235858

తారుమారవుతాయనే ప్రచారం..!

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ ఉంటుందని ఉదయం నుంచి ప్రచారం కావడంతో రానున్న 2023లో జరిగే ఎన్నికల్లోనే ఈ బిల్లు అమల్లోకి వస్తుందని తొలుత ప్రచారం జరిగింది. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించి ఉండటంతో కొన్ని చోట్ల టికెట్లు తారుమారవుతాయనే ప్రచారం జరిగింది. కాంగ్రెస్, బీజేపీతో పాటు మిగితా పార్టీల ఆశావహుల్లోనూ ఇదే విషయమై చర్చ జరిగింది. సాయంత్రం సమయంలో 2028 ఎన్నికల నాటి నుంచి ఈ చట్టం అమల్లోకి వస్తుందని తెలియడంతో ఈ ప్రచారానికి తెరపడినట్లయింది. 2026లో కేంద్రం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టనుందని తెలుస్తోంది.దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనూ కొన్ని కొత్త నియోజకవర్గాలు ఆవిర్భవించేందుకు అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

న్యాయం చేయాలని వృద్ధ దంపతుల వేడుకోలు



నవతెలంగాణ - కాసిపేట

పట్టా చేయిస్తానని తీసుకువెళ్లి తమ భూమిని పట్టా చేయించుకొని మోసం చేశాడని మండలంలోని ముత్యంపల్లికి చెందిన బరిగెల ఆశయ్య, లక్ష్మి దంపతులు వాపోయారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో రోదిస్తూ గోడు వెళ్లబోసుకున్నారు. పెద్దనపల్లి శివారరులో సర్వే నెంబర్ 5/81లో తమకు 8 ఎకరాల అసైన్డ్ భూమి ఉందన్నారు. సోమగూడెంకు చెందిన ఉప్పులేటి శ్రీనివాస్ భూమి అమ్మాలని పలుమార్లు కోరగా తాము తిరస్కరించినట్లు తెలిపారు. అయినప్పటికి ఇంటి చుట్టూ తిరుగుతు పట్టా పాసుపుస్తకం ఇప్పిస్తానని కార్యాలయానికి తీసుకువెళ్లి భార్య పేరుపై 4 ఎకరాలు పట్టా చేయించుకున్నట్లు తెలిపారు. ఈ విషయం తమకు తెలియకుండా 8 ఎకరాల పట్టా పుస్తకం రాసి తమకు ఇచ్చినట్లు తెలిపారు. 2014 తర్వాత కొత్త పుస్తకం రాకపోయే సరికి వెళ్లి వివరాలు తెలుసుకోగా మోసపోయినట్టు గ్రహించామని తెలిపారు. ఎ. స్వరూప భర్త యు. శ్రీనివాస్ పేరు మీద ఉందని వాపోయారు. అధికారులు, శ్రీనివాస్ కలిసి తమ బతుకులు ఆగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కొనుగోలు చేశానని, దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ శ్రీనివాస్ బెదిరింపులకు పాల్పడుతున్నాడని వాపోయారు. తెలియకుండా పట్టా చేసుకున్న విషయంలో ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి తమ భూమి తమకు ఇప్పించాలని కోరారు. ఈ విషయమై శ్రీనివాస్‌ను విలేకరులు ఫోన్‌లో సంప్రదించగా తాను భూమి కొనుగోలు చేసినట్టు తెలిపాడు.

21న ధర్నాను జయప్రదం చేయాలి



నవతెలంగాణ - రెబ్బెన

సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఖైరిగూడ ఓసీపి గోలేటిలోని సీహెచ్‌పీలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఎండీ అక్బర్ అలీ, బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అస్రోఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోలిండియాలో అమలవుతున్న హైపర్ కమిటీ వేతనాలు అమలుచేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, సింగరేణి యాజమాన్యం జీవో నెంబర్ 22ను ఎడిట్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తే ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ చేయలేదన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ తొమ్మిది నుండి 26 వరకు కాంట్రాక్టు కార్మికులు నిర్వహించిన సమ్మెలో భాగంగా కాంట్రాక్టు కార్మికుల సంఘాలతో యాజమాన్యం ఆర్ఎల్‌సీ సమక్షంలో జరిగిన ఒప్పందాలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. 21న బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో గోలేటి ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవధ్యక్షుడు భయ్య మొగిళి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాయిళ్ల నర్సయ్య, ఖైరిగూడ ఓపీపీ ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి సాగర్‌గౌడ్, నాయకులు శంకర్, ఖాదర్, సురేష్, భీంరావు, తిరుపతి, గాందర్ల కవిత, లక్ష్మి, ప్రమీళ, యశోద పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భేషరతుగా క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ - రెబ్బెన



అంగన్‌వాడీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వెంటనే క్షమాపణలు చెప్పాలని కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ ఓదెలు డిమాండ్ చేశారు. సోమవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల నుండి అంగన్‌వాడీలు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారని, ఇందులో భాగంగా ఎమ్మెల్యేకు వినపత్రం ఇవ్వడానికి వెళ్లారని తెలిపారు. అధికార దాహంతో అహంకారంగా మాట్లాడిన ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి రాజేశ్వరి, చంద్రకళ, బాలమ్మ ప్రమీల, మంజుల, సంతోష్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణానికి మేలు

నవతెలంగాణ - రెబ్బెన



మట్టి విగ్రహాలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి మల్లేష్ అన్నారు. సోమవారం వినాయక చవితి సందర్భంగా బీసీ వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో 15 మండలాల్లో 3400 మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన వినాయక విగ్రహాల వల్ల నీరు కలుషితం అవుతుందని, ఆ నీటిని పక్షులు, జంతువులు తాగడం వల్ల చనిపోతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు ఉప్పులేటి మల్లేష్, ఆసిఫాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు విలాసాగర్, నాగేష్, గౌరవాధ్యక్షుడు ఎర్ర రమేష్ పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో చీరల పంపిణీ



నవతెలంగాణ - హాజీపూర్

సొంత ఖర్చులతో కొక్కిరాల రఘుపతిరావు ట్రస్ట్ పేరుతో చీరలు పంచుతున్నామని డీసీసీ అధ్యక్షురాలు సురేఖ అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కళ్ల, నంనూర్, గుడిపేట్, నర్సింగాపూర్, రాపల్లి గ్రామాల్లో కొక్కిరాల రఘుపతిరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ కర్ణాటక ఫలితాలే తెలంగాణాలో రాబోతున్నాయన్నారు. మొన్నటి తుక్కుగూడ బహిరంగ సభలో సోనియా గాంధీ తెలంగాణ ప్రజల కోసం ఆరు అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. రైతులతో పాటు కౌలు రైతులకు రైతుబంధు, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుండి నియోజకవర్గంలో ఉంటూనే ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుస్కూరి శిల్ప శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ ఒడ్డే బాలరాజు, రాజేశ్వర్‌రావు, రాజమౌళి, బొడ్డు శంకర్, దొమ్మటి సత్తయ్య, నగేష్, అత్తె శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ముల్కల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కృష్ణపల్లి సుగుణ , కానుగంటి రేవతి, ఆవుల నీరజ, ఆవునూరి లక్ష్మి, దొడ్డ రాజేశ్వరి, చిప్పగుర్తి రాజేశ్వరి, ఆవుల దేవక్క, ఆవునూరి విజయ, ఆవుల నీరజ, దొడ్డ భాగ్య, రోడ్డ అమ్మాయి, గుడిసెల పోచమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి సురేఖ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అరాచక శక్తిని తరిమికొట్టడానికే రాజకీయాల్లోకి...

- కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్



నవతెలంగాణ-మందమర్రి

నియోజకవర్గం నుండి అరాచక శక్తిని తరిమికొట్టడానికే రాజకీయాల్లోకి వచ్చానని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్ తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి, తనకు నియోజకవర్గంలో వస్తున్న ఆదరణ చూసి సుమన్ ఓర్వలేక సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. విలువైన సింగరేణి ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చింది అమ్ముడుపోవడానికి కాదని పేర్కొన్నారు. ప్రజలను బానిసలుగా అహంకార వైఖరితో పాలన సాగిస్తున్న బాల్క సుమన్‌కు రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పే విధంగా ప్రజలను చైతన్యం చేసే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, మండల అధ్యక్షుడు కడారి జీవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాసరెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు గోపతి బానేష్, ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ చంద్రగిరి ఎల్లయ్య, సీనియర్ నాయకులు లింగన్న, రవీందర్, లాజర్ పాల్గొన్నారు.

మోకాళ్లపై అంగన్‌వాడీల నిరసన



నవతెలంగాణ - సిర్పూర్(టి)

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు సమ్మెలో భాగంగా మంగళవారం మోకాళ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధ్యక్షురాలు ఉమా మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకు చొరవ తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించే వరకు నిరసన కొనసాగిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

తాండూర్ : అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ నాయకులు మంగళవారం మద్దతు పలికారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాదారం ఎంపీటీసీ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్, సింగల్ విండో ఉపాధ్యక్షులు రత్నాకర్‌రావు, లింగయ్య, షేక్ హైమద్ పాల్గొన్నారు.

దోబీ, బార్బర్లను క్రమబద్ధీకరించాలి

కాగజ్‌నగర్ రూరల్: పోలీసు శాఖలోని వివిధ యూనిట్లలో ప్రభుత్వ కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న 164 మంది దోబీ, బార్బర్ల సర్వీసులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ రజక కళా మండలి కార్యదర్శి రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. వ్యక్తిగతంగా రవాణా చార్జీలను మెటీరియల్ ఖర్చులను భరిస్తూ, దేశ, ఇతర రాష్ట్ర రాజధానుల్లో సైతం పోలీసుల వెంట సంచరిస్తూ విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వీరికి టిఎ, డిఎ కూడా లేని విషయాన్ని దృష్టిలో వుంచుకొని దోబీ, బార్బర్లకు న్యాయం జరిగేలా సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరారు. రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ శాఖలలో, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తున్నప్పటికీ దోబీ, బార్బర్ల పట్ల సానుభూతి కలగడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని కోరారు.

పరిహారం చెక్కులు పంపిణీ

కాగజ్‌నగర్ : ఇటీవల పులి దాడిలో మృతి చెందిన పశువుల యజమానులకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, అటవీ శాఖ అధికారి నీరజ్‌కుమార్ తెబ్రివాల్ మంగళవారం చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 46 పశువుల యజమానులకు రూ.7.89లక్షల చెక్కులను అందజేశారు. ఎఫ్‌డీఓ వేణుగోపాల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
బుధవారం | సెప్టెంబర్ 20, 2023 | www.navatelangana.com

ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి

నవతెలంగాణ-జైనథ్

ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ జావీద్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం స్వచ్ఛ హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు వృత్తాకారంలో ఆంగ్ల అక్షరాలతో కూర్చొని పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతను పాటించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటరాజు, కార్యదర్శి ముజీబ్‌ఖాన్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-భీంపూర్

మండలంలోని అర్లి(టి) గ్రామానికి చెందిన సర్పంచ్ కుమారుడు గొల్లి వైభవ్‌తో పాటు అదే గ్రామానికి చెందిన షేక్ సల్మాన్ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను ఏఐసీసీ సభ్యులు డా.నరేష్ జాదవ్ పరామర్శించి ఓదార్చారు మృతికి గల కారణలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భీంపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కమన్వార్ అశోక్ గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్యాల కరుణాకర్, మండల సీనియర్ నాయకులు సుదర్శన్, నిపాని మాజీ సర్పంచ్ కాశీం, మండల ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు నరేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ నాయకులు సుందర్, గజానంద్, అశోక్ పాల్గొన్నారు.



ఖాళీ ప్లేట్లతో అంగన్‌వాడీల నిరసన

- కలెక్టరేట్ ఎదుట బైటాయింపు



ఆదిలాబాద్‌టౌన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె కొనసాగుతోంది. మంగళవారంతో కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న ఈ సమ్మె తొమ్మిదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా కలెక్టరేట్ ఎదుట ఖాళీ ప్లేట్లతో బైటాయించి, నిరసన తెలిపారు. తమకు సరైన వేతనాలు లేక పస్తులు ఉంటున్నామంటూ కాళీ ప్లేట్లను చూపిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బండి దత్తాత్రి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను వారి డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ యాక్షన్ కమిటీని పిలిచి చర్చలు జరపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి పట్ల చాలా మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో అప్పటి వరకు తమ సమ్మె కొనసాగుతోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్ష,కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.స్వామి, ఐద్వా జిల్లా కోశాధికారి ఆర్.మంజుల, అంగన్‌వాడీ యూనియన్ సీఐటీయూ నాయకులు, మల్లికాంబ, పార్వతి మధునిక, కళావతి మయూరి, పద్మ, శోభ, లక్ష్మి, రేణుక, సుజాత, అంగన్‌వాడీ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు రాధా పాల్గొన్నారు.

బాసర : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను మానవీయ కోణంలో ఆలోచించి ప్రభుత్వం పరిష్కరించాలని ముధోల్ జన సమితి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీ సర్దార్ వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, తలపెట్టిన సమ్మె 9వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు తెలంగాణ జన సమితి సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు. వారి సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని అంగన్‌వాడీలకు కనీసం వేతనం రూ.26 వేలు చెల్లించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ, టీచర్, హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలనీ 60 ఏండ్లు రిటైర్‌మెంట్ వయసుగా నిర్ధారించి, అంగన్‌వాడీ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే టీజేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి తులసీరామ్, టీజేఎస్ మండల అధ్యక్షులు పల్లే రాజు, మీనాజ్ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు రాజియా బేగం, అరుణ, లక్ష్మి, ప్రేమలత, సుమలత, రమ పాల్గొన్నారు.


తాంసి



బాసర

తాంసి : అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గత పది రోజులుగా అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు తమకు కనీస వేతనం రూ.26వేలతో పాటు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అన్నారు. అంగన్‌వాడీ సిబ్బందిగా ఉంటూ ప్రభుత్వం ఏ పని చెప్పిన ఓపికతో చేస్తున్నారని అన్నారు. ఓటరు జాబితాల సవరణ లాంటి అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న అంగన్‌వాడీ సిబ్బందినీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకొని వారి డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. వారి డిమాండ్ల సాధనకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సచిన్, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, అంగన్‌వాడీలు విజయలక్ష్మి, భాగిర్థ, విఠబాయి, లక్ష్మి, సుజాత, లలిత ఉన్నారు.

మాజీ సీఎం అక్రమ అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ దీక్ష



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా జిల్లా కేంద్రంలో స్థానిక ఎన్టీఆర్ చౌక్‌లో మంగళవారం టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మెడలో నల్ల కండువాలు వేసుకొని నినాదాలు చేశారు. పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు గుళ్లపల్లి ఆనంద్ మాట్లాడుతూ తెలుగు ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు, ప్రజల కోసం పాటుపడిన మహనీయుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయనను అక్రమంగా అరెస్టు చేసి జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. రాజశేఖర్ బిడ్డ ఏదో చేస్తాడని నమ్మి ఆంధ్రప్రదేశ్‌లో ఓటు వేస్తే ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కక్ష సాధింపు కోసం జగన్ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్ర ప్రజలు జగన్‌కు బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అల్లూరి రాజారెడ్డి, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆత్రం జ్ఞాన సుధా, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సి.భూమన్న పట్టణ అధ్యక్షులు ఎండీ రఫీక్, తెలుగు యువత అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న, నిర్మల్ నియోజకవర్గ నాయకులు సిరికొండ రమేష్, వెంకన్న, నర్సయ్య, పార్లమెంటు నాయకులు, రేసు పోతారెడ్డి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గుల్లపల్లి లావణ్య, గంగారెడ్డి, పతిహార ప్రభాకర్, మహేందర్, గంగారెడ్డి, దివాకర్, అంబుబాయి, జిల్లా మండల నాయకులు ఉన్నారు.

ఐటీడీఏలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాక్ పోస్టులను భర్తీ చేయాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ఐటీడీఏలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాక్ పోస్టులను భర్తీ చేయాలని ఆదివాసీ విద్యార్థి, ఉపాధ్యాయ సంఘం, లంబాడా జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గిరిజన, ఆదివాసీ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ముందు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాకు ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆత్రం సుగుణ, గణేష్, చంద్రకాంత్, లంబాడా జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేష్ జాదవ్, జిల్లా నాయకుడు సిద్ధార్థ్ నాయక్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుంచి ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో బ్యాక్‌లాక్ ఉద్యోగాలను భర్తీ చేయడం లేదన్నారు. వెంటనే ఐటీడీఏలో బ్యాక్‌లాక్ ఉద్యోగాలను భర్తీ చేసి, ఐటీడీఏ ప్రత్యేక డీఎస్సీని ప్రకటించాలన్నారు. సుప్రీంకోర్టు రద్దు చేసిన జీఓ నెంబర్ 3ను తిరిగి పున ప్రారంభించాలన్నారు. జీఓల ప్రకారం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. సమస్యల సాధన కోసం శాంతి యుతంగానే పోరాటాలు చేసి సాధించుకోవాలని అన్నారు. ఈ ధర్నాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన, ఆదివాసీ విద్యార్థి సంఘాల నాయకులు దీపక్, సుమేష్ ఉన్నారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-ఇచ్చోడ

మండలంలోని కామగిరి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ తొడసం బీమ్‌రావ్, గ్రామస్తులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత ఏడాది కామగిరి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేసిన ఫలితంగానే గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు కింద రూ.20లక్షలు అధికారులు మంజూరు చేశారని అన్నారు. అందుకు గ్రామ ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పాదయాత్రలో ప్రధాన సమస్యలు గ్రామంలో సీసీరోడ్డు, మురికి కాలువల నిర్మాణం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, పింఛన్లు, రేషన్ కార్డులు కూడ మంజూరు. చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కడదారపు సుజాత, గ్రామస్తులు ఏనుగు కిష్టారెడ్డి, నక్కల రమణరెడ్డి, క్యాతం రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు ఆవరణలో సత్యాగ్రహ దీక్ష

- ఉద్యోగులతో ఫోన్‌లో మాట్లాడి హామీనిచ్చిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న క్యాంపు కార్యాలయ ఆవరణలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారంతో ఈ సమ్మె 22వ రోజుకి చేరుకుంది. ఇందులో భాగంగా సమ్మె శిబిరం నుంచి ఉద్యోగులందరూ క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఆవరణలో తలకు టోపీలు ధరించి, మెడలో ప్లకార్డులు వేసుకొని బైఠాయించి, నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు పడాల రవీంద్ర మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు మినిమం టైమ్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో ఎమ్మెల్యే జోగు రామన్న స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. తమ డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సీఎంను కల్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పార్థసారథి, వెంకటి, ప్రవీణ్, శ్రీకాంత్, సలీమ్, హిమబిందు, మంజుల పాల్గొన్నారు.



డిగ్రీ కళాశాలలో ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వం సైన్స్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓజోన్ పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, ఓజోన్‌కు కలుగుతున్న నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించారు. శుభాంగి బీఎస్సీ థర్డ్ ఇయర్ అండ్ టీం మొదటి బహుమతి, శ్వేత అండ్ టీం బీఎస్సీ ఫస్ట్ ఇయర్లకు రెండో బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటడం సాధ్యమైనంత వరకు వాహనాల వాడకాన్ని తగ్గించడం పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి చర్యలు చేపడితే భావి జీవితం సజావుగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఈకేవైసీ కోఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్, అకాడమీ కోఆర్డినేటర్ కె.రఘునాథ్, ఆచార్యులు ఏ.జ్యోత్స్న, పీడీ అనిత, కే.రమేష్, సంతోష్ కుమార్, డాక్టర్ నర్సింగ్‌రావు, దయాకర్, జ్ఞానేశ్వర్, ఆనందం, కపిల్, సలీహా, యాస్మిన్ అఫ్రిన్ సుమయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

అణిచివేయాలని చూస్తే ఊరుకోను

- కక్షపూరిత ధోరణి మానుకోవాలి
- ఏసీడీపీ నిధులు ఆపితే నిరాహారదీక్ష చేస్తా
- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

నేను ఇంకా ఎమ్మెల్యేనేనని, ప్రభుత్వ పెద్దలు ఉద్దేశ పూర్వకంగా తనను అనిచివేయాలని చూడటం సరికాదని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్య బద్దంగా రెండు పర్యాయాలు గెలిచి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని అన్నారు. ఎమ్మెల్యేగా తన పదవీ కాలం ఉండగానే తనను కక్షపూరితంగా అనిచి వేయాలని చూడటం సమంజసం కాదన్నారు. పార్టీ అభ్యర్థిగా పేరు ప్రకటించిన వ్యక్తికి ఇచ్చిన కనీస గౌరవం కూడా తనకు ఇవ్వకుండా ఆయా శాఖల అధికారులు అనుసరిస్తున్న తీరు మంచిది కాదని హెచ్చరించారు. బీఆర్ఎస్ టికెట్ ప్రటించిన మరుసటి రోజునుంచి తనకు పోలీసులు భద్రతను తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. ఒక మహిళా ఎమ్మెల్యే పట్ల పోలీసు అధికారుల తీరు ఇలా ఉండటం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఖానాపూర్ సీఐ మర్యాదపూర్వకంగా నైనా తనను ఇంతవరకు కలువలేదని వాపోయారు. ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికోసం పలుమార్లు మంత్రి కేటీఆర్ వద్దకు వెళ్లినా నిధులను మంజూరీ చేయక పనులు అర్ధాంతరంగా నిలిచి పోయేలా చేశారని తెలిపారు. తన అల్లుడు, కూతురు ఇంటికిరాని పరిస్థితి కల్పించిన తీరును ఆమె గుర్తుచేశారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం తనకు రావాల్సిన ఏసీడీపీ నిధులు రూ. 2.25 కోట్లు ఆపేయాలని చూస్తే పట్టణంలో నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. కేటీఆర్ ఖానాపూర్ పర్యటనకు వచ్చినప్పుడు తానేంటో నిరూపిస్తానని అన్నారు. నియోజకవర్గంలో అడ్రస్‌లేని వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించి ఓట్లేయమంటే ఇక్కడి ప్రజలు అజ్ఞానులు కారని అన్నారు. ఎవరో అన్నట్టు తాను పారాషూట్ నాయకురాలిని కాదని, బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి మాత్రం పారాషూట్ ద్వారా వచ్చినట్టు ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. స్థానిక మున్సిపల్ చైర్మెన్‌ను ప్రజలు వ్యతిరేకించినా ఎవరి మాట వినకుండా ఆయనను ఆ పదవిలో కూర్చోబెట్టానని, అలాగే గతంలో ఇతర పార్టీలో కనీస గౌరవం లేని వ్యక్తిని పార్టీలోకి తీసుకోని మండల పార్టీ అధ్యక్షునిగా చేస్తే ఈ ఇద్దరు వెన్నుపోటు విధానం అవలింభించారన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో తాను ఖచ్చితంగా బరిలో ఉంటానని రేఖానాయక్ స్పష్టం చేశారు.

బీఆర్ఎస్‌కు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి



నవతెలంగాణ-ఇచ్చోడ

చిరుఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటుతో సమాధానం చెప్పాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి విలాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ అంగన్‌వాడీ నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకున్న సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాలు లేవని, ఉద్యోగంలో ఉన్నవారికే ఉద్యోగ భద్రత కరువైందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా చిరుఉద్యోగులతో వెట్టి చాకిరి చేయించడం ఏంటని ప్రశ్నించారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. పెన్షన్, ఈఎఫ్ఐతో పాటు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూ జిల్లా నాయకులు సిర్ర దేవేందర్, ఏఐటీయూసీ మండల కన్వీనర్ కల్లెపెల్లి గంగయ్య, అంగన్‌వాడీ సంఘం నాయకురాలు శ్యామల, ఆనంద, చంద్రకళ, వజ్రమాల, గంగమ్మ పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలోనే పరీక్షలు చేసుకోవాలి

నవతెలంగాణ-తాంసి



జ్వరంతో పాటు ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేసుకొని మందులు వాడాలని, భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నిఖిల్ రాజ్ అన్నారు. మంగళవారం భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గిరిగాం గ్రామంలో వైద్యారోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ష కాలంలో పరిసరాల ఆపరిశుభ్రత, బోర్వెల్ నీళ్లు తాగడం వల్ల, చలి జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజానన్ మండల ఆరోగ్య విస్తరణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్ పర్యవేక్షకులు బి.గంగాధర్, ఎంఎల్‌హెచ్‌పీ జి.సంధ్యారాణి, ఆరోగ్యకార్యకర్త ఎన్.సరస్వతి, ఆశాకార్యకర్తలు సంగీత, రజిత, శకుంతల, ఇందిర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కలిసి కట్టుగా పోరాడుదాం.. మండలాన్ని సాదిద్దాం..

- పిప్పల్‌ధరి మండల సాధన కమిటీ అధ్యక్షులు తెలంగ్ బాపురావ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

పిప్పల్‌ధరి మండలం ఏర్పాటుకు ప్రతి ఒక్కరం కలిసి కట్టుగా పోరాడి మండలాన్ని సాధిద్దామని పిప్పల్‌ధరి మండల సాధన కమిటీ అధ్యక్షులు తెలంగ్ బాపురావ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని లోహార గ్రామంలో సర్పంచ్ ఆత్రం అనసూయబాయి-సోము అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హజరై పిప్పల్‌ధరి మండల ఏర్పాటు అవశ్యకతపై ఆయన వివరించారు. అనంతరం లోహార గ్రామస్తులు తీర్మాణం చేసి, పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోహార, జాంగూడ, ఎస్సీగూడ, సాలెగూడ, చిలటిగూడ, శివగూడ గ్రామాలకు దూరం భారం తగ్గించి, ప్రభుత్వ సేవలు దగ్గర చేసి, అభివృద్ధి కోసం పిప్పల్‌ధరిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సలహదారులు తెలంగ్ అజయ్‌కుమార్, లోహార పటేల్ మర్సుకొల మానిక్‌రావు, జాంగూడ పటేల్ వెర్కడ గణేష్, ఎస్సీగూడ పటేల్ గాయక్వడ్ అంబదాస్, సాలెగూడ పటేల్ మర్సుకొల బాపురావ్, చిలటిగూడ పటేల్ సోయం రాంషావ్, శివగూడ పటేల్ వేర్కడ భీంరావు, యువకులు పెందూర్ మారుతీ, మర్సుకొల భీంరావ్, సంజు, దౌలత్, మెస్రం కాశిరావు, పెందూర్ భీంరావ్, కేషవ్, చారీక్‌రావు, పంద్ర జంగు ఉన్నారు.



ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-నేరడిగొండ

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలకేంద్రం అటవీ ప్రాంతంలో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆదిలాబాద్‌కు చెందిన మునిగొట్ల విష్ణువర్ధన్(17) నేరడిగొండ అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా వీరు వడూర్‌లోని అమ్మమ్మ ఇంట్లో ఉంటున్నారు. తమ కుటుంబాన్ని తాత పర్యంతం శంకర్ పోశించేవారు. తాతకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో హైదరాబాద్‌లో చిక్సిత్స పొందుతున్నాడు. కుటుంబ బరువు బాధ్యతలు ఎవరు చూస్తారని మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేసినట్టు ఎస్సై సాయన్న తెలిపారు.

నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
బుధవారం | సెప్టెంబర్ 20, 2023 | www.navatelangana.com

హెల్త్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి సంస్థలో పనిచేసి పదవి విరమణ పొందిన ఉద్యోగులు సీపీఆర్ఎంఎస్ హెల్త్ కార్డు పొందేందుకు మరో అవకాశం సింగరేణి కల్పించిందని బెల్లంపల్లి ఏరియా జీఎం డి రవిప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు పదవి విరమణ పొందిన ఉద్యోగులు హెల్త్ కార్డు లేని ప్రతి ఉద్యోగి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉద్యోగ విరమణ పొందిన ఉగ్యోగులు, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హెల్త్ కార్డు కోసం రూ.40 వేలు డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇదివరకే కొన్ని డబ్బులు కట్ అయినవారు మిగతా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రూ.40 వేలు వేతనం నుంచి మినహాయించబడిన వారు కేవలం దరఖాస్తును మాత్రమే ఈ ఏడాది డిసెంబర్ 31 తేదీలోగా సంబంధిత మైన్స్ లేదా డిపార్టుమెంట్లలో అందజేయాలని జీఎం కోరారు.

రుద్రపూర్‌లో నా భూమి-నా దేశం కార్యక్రమం

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని రుద్రపూర్ గ్రామంలో మంగళవారం బీజేపీ నాయకులు నా భూమి-నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ రేయింబవళ్ళు శ్రమిస్తున్నారని తెలిపారు. త్వరలోనే చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుతో దేశంలో మహిళల కళలను సాకారం చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురే శ్యామ్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తు అశోక్, మండల అధ్యక్షుడు తిరుపతిగౌడ్, ఉపాధ్యక్షుడు పురుషోత్తమ చారి, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, సర్పంచ్ చౌదరి నానయ్య, మోర్లే బాపురావు, చాప్లే సత్యనారాయణ, డోకే మల్లేష్, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు, హాస్టల్ వర్కర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు కృష్ణమాచారి డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన సమ్మె నోటీసు మేరకు ప్రభుత్వం అధికారులు స్పందించకపోవడంతో సమస్యల పరిష్కారం కోసం వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టేకం ప్రభాకర్‌తో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ నెంబర్ 16ను సవరించి దానిలో డైలీవేజ్ అనే పదం చేర్చాలన్నారు. ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పోస్టులను మంజూరు చేయాలన్నారు. రోజువారి కార్మికులను అవుట్ సోర్సింగ్ విధానానికి మార్చే ప్రక్రియ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. పనిచేస్తున్న కార్మికుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ శ్రమ్ పోర్టల్లో కార్మికులందరి పేర్లు నమోదు చేయాలని, సమస్య పరిష్కారానికి అధికారులు, కార్మికుల ప్రతినిధులతో జాయింట్ సమావేశం నిర్వహించాలన్నారు. సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జాదవ్ రాజేందర్, జిల్లాలోని అన్ని హాస్టళ్ల వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భం దాల్చిన మహిళలు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. గర్భం దాల్చిన మహిళల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, గర్భిణులలో రిస్క్ కేసుల వివరాలను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రక్తహీనత లోపం గల గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలను గుర్తించి వారికి సకాలంలో పోషకాహారం అందేలా న్యూట్రిషన్ కిట్ల పంపిణీకి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు బాలింతలకు అందించే కేసీఆర్ కిట్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు, బాలింతలకు అందించే పోషకాహారం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మహిళల సంక్షేమం దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ జాఫర్



నవతెలంగాణ-కెరమెరి

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు షేక్ జాఫర్ అన్నారు. మంగళవారం మండలంలోని కైరే గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5177 వేల కోట్లు స్కాలర్షిప్‌లు, పెండింగ్లో ఉంచిందని, మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచడం లేదని విమర్శించారు. విద్యార్థులకు అన్ని తరగతులకు బోధించుటకు సరిపడా సిబ్బంది లేక పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆరోపించారు. పాఠశాలల్లో సుమారు 19 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నప్పటికీ, కేవలము 5వేల పైచిలుకు ఉపాధ్యాయ ఖాళీల భర్తకి నోటిఫికేషన్ జారీ చేయడం సరైనది కాదన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ప్రతి పాఠశాలలో అన్ని తరగతుల విద్యా బోధనకు ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామచందర్, నాందేవ్ పాల్గొన్నారు.

మానవహారంతో అంగన్వాడీల నిరసన



ఆసిఫాబాద్‌లో మానవహారం నిర్వహించి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11 నుంచి కలెక్టరేట్ ఎదుట చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఆదివాసీ ప్రాంతాల్లో తాము చేస్తున్న సేవలు ఎంతో విలువైనవన్నారు. అటువంటి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయకపోవడం దారుణమన్నారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, అంగన్వాడీ ఉద్యోగులు వనిత, అంజలి, సరోజిని, కల్పన, సంగీత పాల్గొన్నారు.

దహెగాం : తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు మండలకేంద్రంలోని వారాంతపు సంతలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు వజ్రమ్మ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. గత తొమ్మిది రోజులుగా వివిధ రకాలుగా కార్యక్రమాలు చేపట్టి తమ డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు జయ, విజయలక్ష్మి, రూప, ఈశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.



దహెగాంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

రెబ్బెన : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ ఓదెలు అన్నారు. మంగళవారం సమ్మెలో భాగంగా ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 11వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సమ్మె కొనసాగిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ ఓదెలు సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి రాజేశ్వరి, చంద్రకళ, బాలమ్మ ప్రమీళ,మంజుల, సంతోషి, అంగన్‌వాడీ ఉద్యోగులు, ఆయాలు పాల్గొన్నారు.



రెబ్బెనలో ఒంటికాలుపూ నిలబడ్డ అంగన్‌వాడీలు

మృత్యువులోనూ వీడని అన్నదమ్ముల బంధం

- లారీ ఢీకొని ఇద్దరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు
- పండుగ పూట మండలకేంద్రంలో విషాదం



ప్రమాదానికి గురైన కారు

నవతెలంగాణ-దహెగాం

అన్నదమ్ములంటే కలకాలం కలిసి బ్రతకాలంటారు పెద్దలు. కానీ కలిసిమెలిసి బ్రతకడంలోనే కాదు మరణంలోనూ వీరి బంధం విడిపోలేదు. ప్రయాణిస్తున్న కారును లారీ రూపంలో మృత్యువు కబలించడంతో మండలకేంద్రానికి చెందిన అన్నదమ్ములు నాగుల తిరుపతి(50), నాగుల నాగేష్(47) ఆదివారం అర్ధరాత్రి మరణించడంతో పండుగ పూట దహెగాం మండలకేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. మండలకేంద్రానికి చెందిన నాగుల తిరుపతి, నాగేష్ స్వయాన అన్నదమ్ములు. వీరిరువురు కలిసిమెలిసి జీవిస్తున్నప్పటికీ వ్యాపార నిమిత్తం దహెగాం మండలకేంద్రంలో నివసిస్తుండగా నాగేష్ మంచిర్యాలలో నివాస ముంటున్నాడు. ఆదివారం ఉదయం నాగుల తిరుపతి భార్య పార్వతితో కలిసి చంద్రాపూర్‌లోని తమ బంధువుల ఇండ్లలో కార్యక్రమానికి వెళ్లారు. అదే రోజున తిరుపతి తమ్ముడు నాగేష్ కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. దీంతో కార్యక్రమం అనంతరం రాత్రి తమ్ముడు నాగేష్‌తో కలిసి తన కారులో భార్యాభర్తలు తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తున్న క్రమంలో అర్ధరాత్రి వాంకిడి మండలం గణేష్‌పూర్ వద్ద లారీని ఢీ కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న నాగుల తిరుపతి, సోదరుడు నాగుల నాగేష్ అక్కడికక్కడే మృతిచెందగా తిరుపతి భార్య నాగుల పార్వతికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానిక పోలీసులు మృతదేహాలను బయటకు తీసి తీవ్రంగా గాయపడిన పార్వతిని ఆస్పత్రికి తరలించారు.



మృతులు నగేష్, తిరుపతి

చితిపై భర్త, ఆస్పత్రిలో భార్య

జీవితంలో పగోడికి కూడా ఇంత కష్టం రావొద్దని అనుకొనే హృదయ విదారకర ఘటన మండలకేంద్రంలో పండుగ పూట చోటుచేసుకుంది. ప్రమాదంలో భర్త నాగుల తిరుపతి, భర్త తమ్ముడు నాగుల నాగేష్‌లు సంఘటన స్థలంలో చనిపోగా మండలకేంద్రంలో ఇరువురికి దహన సంస్కారాలు నిర్వహించారు. వారు చితిపై ఉన్న సమయంలో భార్య నాగుల పార్వతి ఘటనలో గాయపడి స్పృహ కోల్పోయి మంచిర్యాల ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడం అందరి హృదయాలను కలిచివేసింది. భర్త చనిపోయాడన్న విషయం తెలియకపోవడం ఒక వంతైతే. కడసారి చూపుకు కూడా ఆమె నోచుకోలేదని పలువురు కంటతడి పెట్టారు. మృతుడు తిరుపతి మండలకేంద్రంలో గతంలో కారోబార్‌గా, కారోబార్‌ల సంఘం అధ్యక్షుడిగా. సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శిగా, ఏఐటీయూసీ జిల్లా నాయకులుగా కూడా పనిచేశారు. తిరుపతికి ఇద్దరు కుమార్తెలే కావడంతో చిన్న కుమార్తె రాజశ్రీ తండ్రి చితికి నిప్పంటించింది. నాగేష్‌కు కూడా ముగ్గురు కుమారులు, భార్య ఉన్నారు. వీరిద్దరిది దహెగాం మండలకేంద్రమే కావడంతో ఇద్దరి దహన సంస్కరణలు ఒకేసారి ఒకేచోట నిర్వహించారు.

వినాయక మండపాల్లో కొత్త సంస్కృతి

- లక్కీడ్రాలతో భక్తులను ఆకట్టుకునే ప్రయత్నం
- చందాలు లేకుండా వేడుకల నిర్వహణ



లక్కీడ్రాలకు సంబంధించిన ఫెక్సీలను ఏర్పాటు చేసిన మండపాల నిర్వాహకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రస్తుతం వినాయక నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి కొత్త సంస్కృతితో ప్రారంభమయ్యాయి. జిల్లాలోని అనేక వినాయక మండపాల్లో లక్కీ డ్రాలు పెట్టి భక్తులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. వీటికి సంబంధించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రచారం కూడా నిర్వహించడంతో పాటు, వాట్సాప్ గ్రూప్‌లలో వాటిని పోస్ట్ చేస్తున్నారు. వినాయక ఉత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో లక్కీ డ్రాలపై ప్రత్యేక కథనం.

మండలపాల వద్ద లక్కీడ్రాలు

జిల్లావ్యాప్తంగా వినాయక మండపాల్లో కొత్త సంస్కృతికి నిర్వాహకులు తెర లేపారు. దాదాపు ప్రతి వినాయక మండపం వద్ద లక్కీ డ్రాలు ఏర్పాటు చేశారు. గతంతో పోలిస్తే లక్కీ డ్రాల సంస్కృతి పెరిగిందనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే అదే స్థాయిలో ప్రచారం కూడా చేస్తున్నారు.

భక్తులను ఆకట్టుకునే ప్రయత్నం

జిల్లా కేంద్రంలోని అనేక వినాయక మండపాల్లో లక్కీ డ్రాలతో భక్తులను ఆకట్టుకుంటున్నారు. సంఘ సేవ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆల్టో కారు లక్కీ డ్రాగ పెట్టగా, బాపునగర్ శారద గణేష్ మండలి వారు రాయల్ ఎన్ ఫీల్డ్ బైక్, టిఆర్ నగర్‌లో బంగారం లక్కీ డ్రాగ పెట్టారు. వీటితోపాటు ఇతర వినాయకుల వద్ద కూడా ఇదే కొనసాగుతోంది.

చందాలు లేకుండా వేడుకల నిర్వహణ

గతంలో ప్రతి వినాయక మండపం నిర్వాహకులు ప్రజల వద్ద నుంచి చందాల రూపంలో డబ్బులు అడిగేవారు. ప్రస్తుతం లక్కీ డ్రాలు నిర్వహిస్తుండగా లక్కీ డ్రా పెట్టిన దానికంటే అధికంగా టోకెన్లు అమ్మడం మిగిలిన డబ్బులు నిర్వహణకు వినియోగించడం సర్వసాధారణంగా కనిపిస్తోంది. నిర్వాహకులు భక్తుల వద్ద నుండి చందాలు వసూలు చేయకుండా వేడుకలు నిర్వహించడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగమే ఈ లక్కీ డ్రా లు అని నిర్వాహకులు చెప్పడం కనిపించింది. వినాయకుడికి చందా రాయడం బదులు టోకెన్ కొనుగోలు చేస్తే సరిపోతుంది కదా అని భక్తులు కూడా చెబుతున్నారు.

26న చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

కాగజ్‌నగర్ : ఈ నెల 26న చాకలి ఐలమ్మ జయంతి వేడుకల సందర్భంగా పట్టణంలో దోభీ ఘాట్‌లో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేయనున్నట్టు రజక సంఘం పట్టణ అధ్యక్షుడు జంగాలపల్లి రాజేష్ తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు కోనేరు కృష్ణారావు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కరుణాకర్, కమిటీ సభ్యులు కనకయ్య, లచ్చయ్య, బాపు, వంశీ, చంద్రయ్య, ఎల్లయ్య, పెంటయ్య, శంకరయ్య, లింగమయ్య, శ్రీనివాసు పాల్గొన్నారు.

మండలంలో దోమల మందు పిచికారి

వాంకిడి : మండలంలోని లంజన్‌వీర గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ దోమలు మందు పిచికారి చేయడం జరిగిందని హెచ్ఈఓ రవిదాస్ అన్నారు. గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొనకుండా ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. టైర్లలో, డ్రంబుల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ఇంటి ఆవరణలో, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగానే మెడికల్ క్యాంపు నిర్వహించి ప్రజలకు మందులు పంపిణీ చేశారు.

కొలువుతీరిన గణనాథుడు

- జిల్లావ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు
- పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు పంపిణీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తొమ్మిది రోజుల పాటు ఘనంగా పూజలు అందుకోనున్న గణనాథుడు సోమవారం కొలుతీరాడు. జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహించారు. బాజాభజంత్రీలు మంగళహారతులు మధ్య ఎక్కడికక్కడ గ్రామాలు పట్టణాలు తేడాలేకుండా వినాయక విగ్రహ ప్రతిష్ఠించారు. కొలువుదీరిన గణనాథులకు జిల్లా వ్యాప్తంగా ప్రముఖులు పూజలు నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయానికి వెళ్లే రోడ్డులో సంఘ సేవ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ వినాయకున్ని ప్రతిష్ఠించారు. వినాయక చవితి పురస్కరించుకొని జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవలక్ష్మి జిల్లా కేంద్రంలోని తన ఇంట్లో భర్త సోనేరావుతో కలిసి వినాయకుని ప్రతిష్ఠింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమారుడు సాయినాథ్, కూతురు అరుణ, నాయకులు పాల్గొన్నారు.

దహెగాం : మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం వినాయక చవితి సందర్భంగా గణనాథులు కొలువుదీరారు. భాజాభజంత్రీలు, వేద మంత్రోచ్ఛరణల మధ్య మొదటి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండో రోజు మంగళవారం సైతం ఆయా వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి వినాయకులపై అవగాహన పెంచే కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో పలు సంఘాల ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి వినాయకులు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద చౌక్ వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ బాబు చేతుల మీదుగా మట్టి వినాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల ఆంజనేయులు నాయకులు శ్రీకాంత్, లింగయ్య, సునీత, మంగ, వేణుగోపాల్, శ్రీనివాస్, శ్రీకాంత్, మోహన్, సంజీవ్, తిరుపతి, ధర్మయ్య పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేశ్, మున్నూరు కాపు సంఘం నాయకులు సురేష్, పెంటయ్య, ప్రహ్లాద్, మారుతి, నాగరాజ్, ప్రశాంత్, వెంకటేష్ పాల్గొన్నారు.

వాంకిడి : మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బండె తుకారాం మంగళవారం ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం నివారణ కోసమే మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆయనతో పాటు సింగిల్‌విండో చైర్మన్ జాబిరె పెంటు, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులకు టీఎస్‌యూటీఎఫ్ మద్దతు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



తమ సర్వీస్ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న నిరసన దీక్ష 22వ రోజు టీఎస్‌యూటీఎఫ్ నాయకులు మద్దతు తెలిపి రూ.12000 ఆర్థిక సహాయం, స్థానిక జడ్పీ బాలికల కాంప్లెక్స్ ఉపాధ్యాయులు రూ.13000 చిన్న రాస్పెల్లి కాంప్లెక్స్ ఉపాధ్యాయులు రూ.పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. వెంటనే సర్వీస్ రెగ్యులర్ చేయాలని, అంతవరకు కనీస వేతన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకులు ఇందురావు, హేమంత్ షిండే, ఉషన్న, స్థానిక జడ్పీ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు శంకర్, లాలజీ, సంతోష్, చంద్రయ్య, తిరుపతి, గోవింద్, రవీందర్, బదిరావ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా కోశాధికారి నగేష్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్ కుమార్, పీటీఐ అధ్యక్షుడు సత్యనారాయణ, రమేష్, రాజేష్, సతీష్, కేజీబీవీ సీఆర్టీలు సురేఖ రాథోడ్, నాన్ టీచింగ్ సిబ్బంది భవాని, తిరుమల, మమత పాల్గొన్నారు.

అధికారుల వేధింపులతో కార్మికుడు ఆస్పత్రిపాలు

- ఆలస్యంగా వెలుగులోకి ఘటన

నవతెలంగాణ-రెబ్బెన



అధికారుల వేధింపులతో ఎస్అండ్‌పీసీ జమీందార్‌గా పని చేస్తున్న పొట్ట శ్రీనివాస్ మానసికంగా కృంగిపోయి ఆస్పత్రి పాలయ్యాడు. తన అనారోగ్యానికి అధికారులే కారణమని రాసుకొని పెట్టుకున్న చీటీ జేబులో లభించింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిలో శ్రీనివాస్ ఎస్అండ్‌పీసీగా విధులు నిర్వర్తిస్తున్నాడు. గతేడాది ఆగస్టులో శ్రీనివాస్ పరస్పర ట్రాన్స్‌ఫర్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీన్ని అధికారులు అడ్డుకున్నారు. దీంతో మానసిక క్షోభకు గురవుతూ అనారోగ్యం పాలయ్యాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. బెల్లంపల్లి ఏరియాలో వంద మంది సెక్యూరిటీ గార్డులు ఉండాల్సి ఉండగా యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ కేవలం 35 మందితో పనులు చేయించుకుంటోందని హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పత్యం రాజాబాబు పేర్కొన్నాడు. పనిభారం మోపుతూ భయభ్రాంతులకు గురి చేయడంతోనే శ్రీనివాస్ అనారోగ్యానికి గురయ్యాడని తెలిపారు. దీనిపై డీవైపీఎం రెడ్డిమల్ల తిరుపతి వివరణ కోరగా, శ్రీనివాస్ అనారోగ్యానికి గురైన విషయం వాస్తమే కావచ్చు కానీ తన దృష్టికి రాలేదన్నారు. దీనిపై విచారణ జరిపి నిజమైతే అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-కోటపల్లి



మండలంలోని కోటపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాగంపేట ఫారెస్ట్ రోడ్లను బ్రిడ్జి, కల్వర్టులను కోటపల్లి ఎస్సై సురేష్ సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా ఫారెస్ట్‌ను జల్లెడ పడుతున్నారు. అనుమానాస్పద వ్యక్తులను విచారించారు. డాగ్స్ స్క్వడ్, బాంబ్ టీం సిబ్బందితో ఫారెస్ట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ప్రచారం చేస్తున్నారు. అసాంఘిక శక్తులకు సహకరించవద్దని అలా ఎవరైనా సహకరించినట్టు తెలిస్తే చట్టపరంగా శిక్ష అనుభవిస్తారని అన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలి

నవతెలంగాణ-జైపూర్



పరిసరాల పరిశుభ్రతకు ఎవ్వరికి వారుగా కృషి చేయాలని వేలాల గ్రామ పంచాయతి సర్పంచ్ ప్యాగ శ్యామ లక్ష్మన్ కోరారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రతపై పతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి ఉప సర్పంచ్ డేగ నగేష్ పటేల్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్‌తో పాటు నాయకులు లక్ష్మన్, ఉపాధ్యాయులు సంతోష్ శర్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- కుందారం బ్యాంక్ మేనేజర్ సంతోష్



నవతెలంగాణ-జైపూర్

తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వార అమలవుతున్న పథకాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కుందారం శాఖ మేనేజర్ సంతోష్ కోరారు. కుందారం బ్యాంకు పరిధి మద్దులపల్లిలో స్థానిక సర్పంచ్ తాటి జైపాల్‌తో కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాబార్డ్ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహణ కార్యక్రమంలో భాగంగా ఖాతాదారుల సౌకర్యార్థం రుణాల పంపిణీతో పాటు సామాజిక భద్రత పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం సభ్యులు సామాజిక భద్రత పథకాలు జీవనజ్యోతి, సురక్షణ భీమా, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలను ఆటపాటల ద్వార గ్రామస్థులకు అవగాహణ కల్పించారు. కార్యక్రమంలో ఎంపీ రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం మెజీషియన్ ఆనంద్ కుమార్, కుందారం బ్యాంకు శాఖ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సోనియా ప్రకటించిన ఆరు డిక్లరేషన్లతో ప్రజల్లోకి వెళ్తాం



నవతెలంగాణ-జన్నారం

హైదరాబాదులోని తుక్కుగూడలో ఆదివారం నిర్వహించిన విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన 6 డిక్లరేషన్లను ప్రజల్లోకి తీసుకువెళ్తామని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దుమల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం జన్నారంలో మీడియాతో మాట్లాడుతూ రైతులకు ఎకరానికి రూ.15వేలు, మహిళలకు రూ.500 కే సిలిండర్, రూ.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అందిస్తామన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ మేనిఫెస్టోను పక్కాగా అమలు చేసిందని, రాబోయే ది కాంగ్రెస్ అని అధికారం లోకి రాగానే మొదటి సంతకం 6 పథకాలుపైన చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్, అధ్యక్షులు మామిడిపెల్లి ఇందయ్య, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పోడేటి శ్రీనివాస్‌గౌడ్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొంతల లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, రాజేష్, ప్రశాంత్, రోహిదాసు, ముజ్జు, ప్రవీణ్, జై కుమార్, నిశాంత్, రేవంత్, విల్సన్, షారూక్, ప్రసాద్, వంశీ, అజయ్, అభిషేక్ ఉదయ్, సన్నీ పాల్గొన్నారు.

నూతన ఎస్సైని కలిసిన జర్నలిస్టులు

నవతెలంగాణ-రామకృష్ణపూర్

రామకృష్ణాపూర్ పట్టణ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన జి. రాజశేఖర్ ను సోమవారం పట్టణ జర్నలిస్టుల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై జి.రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటి వరకు 95 మండపాలు ఆన్‌లైన్‌లో దరకాస్తూ చేసుకున్నారని మిగతావారు కూడా త్వరగా ఆపలైన్‌లో దరకాస్తూ చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. విద్యుత్ కనెక్షన్లను పట్టణ ఏఈ సలహాలు సూచనలుతో కనెక్షన్లు చేయించుకోవాలని ప్రతి మండపం వద్ద కనీసం ఇద్దరూ వాలంటరీలు ఉండేలా నిర్వాహకులు చూసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలు పెట్టవద్దని, భక్తి పాటలు మాత్రమే వేయాలని తెలిపారు. ఇతర మతాల, కులాలను వర్గాలను కించపరిచే విధంగా పాటలు వేయవద్దని తెలిపారు.పండుగను ప్రశాంత వాతారణంలో జరుపుకోవాలని, పోలీసు వారి సూచనలు తప్పక పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రామిల్ల శ్రీనివాస్, పోలుదాసరి శ్రీనివాస్, తూమల భవిష్యత్, పరికిపండ్ల రాజు, రానవేన రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-జన్నారం

మండలంలో చింతగూడ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రాజేశ్వరి పెళ్లికి, మండల మాదిగ సంఘాల నాయకులు రూ.5850 ఆర్థిక సాయం అందజేశారు. రాజేశ్వరి వివాహం సోమవారం మండల కేంద్రంలోని, రామాయణంలో జరుగుతుండగా, వారు వివాహంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘ నాయకులు కొండుకూరి ప్రభుదాస్, మంద రాజేష్, శ్రీపెల్లి రామకృష్ణ, కొండుకురి ప్రదీప్, కుడుకల రాజేందర్, ముల్కల్ల రమేష్, ముగాల అర్జున్, చాకలి లక్ష్మణ్ పాల్గొన్నారు

ఎమ్మెల్యే, కౌన్సిలర్ భేషరతుగా క్షమాపణలు చెప్పాలి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్

నవతెలంగాణ-కాసిపేట

బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టిన అంగన్‌వాడీల పట్ల, సీపీఐ(ఎం), సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులతో దురుసుగా ప్రవర్తించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అనుచరుడు కౌన్సిలర్ క్షమాపణ చెప్పాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు మంగళవారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించాల్సింది పోయి, కార్మికులను రెచ్చగొట్టే పద్ధతులు అనుసరిస్తు, తోటి కార్మికులతో, పోలీసులతో సెంటర్లకు తాళాలు పగలగొట్టించే చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే తన అనుచరులను ఉసిగొల్పి అంగన్‌వాడీలు తమ నాయకులను కించపర్చడం సరికాదన్నారు. దీని వెనక సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రతో ఈ తతంగమంత చేయించారు. పైగా



మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడమంటే చాకలి ఐలమ్మ వారసత్వాన్ని మరచిపోవడమే అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, సంగీత, రాజ్యలక్ష్మి, జ్యోతిలత, శంకరమ్మ సాహేరా, లక్ష్మి, భారతి, రుక్మిణీ, విమల, రజిని పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం



నవతెలంగాణ-జన్నారం

ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మహేంద్రలు, సోమవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో మహేంద్ర సంఘం జెండాను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహేంద్ర సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎమ్మార్ నరసింహారావు మాట్లాడుతూ మేదరి జాతి వెదరు వృత్తిగా అడవిని నమ్ముకుని, అందులో దొరికే వెదురు ద్వారా వస్తువులు, చాటలు, గంపలు, తడుకలు, మొంటెలు, మొదలగు వస్తువులు తయారు, చేసి ఊరూర తిరిగి అమ్ముకుని జీవించే సంచార జాతి మాది అన్నారు. మనిషి పుట్టిన నాడు, మేము తయారు చేసిన చాటలో వేస్తారు, చనిపోతే పాడెతో మోస్తారు. ఈ విధంగా మా పాత్ర ఎంత ఉన్న మా జాతి వారికి అదరణ కరువు అవుతోందన్నారు. ప్రభుత్వ పరంగా మాకు ఎటువంటి సహాయ సహకారాలు లేవు, విద్యలో గాని, ఉద్యోగాల్లో గాని, రిజర్వేషన్‌లు లేవని అన్నారు. రెక్కాడితే గాని డొక్కడని నిరుపేద కుటుంబాలు చాల ఉన్నాయన్నారు. ప్రభుత్వం మహేంద్రలను ఆదుకోవాలని అన్నారు. మేదరి జాతిని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని కోరారు. మేదరి కార్పోరేషన్ ద్వారా ఆర్థిక సహాయం ఇప్పించాలన్నరు. చదువుకోనే వారికి హస్టల్ వసతి, చదివిన వారికి ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలన్నరు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, మేదరి సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు చేలువేరు నరసయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, కోడి జుట్టు రాజన్న, పిల్లి మల్లయ్య, పిల్లి కనకయ్య, సంద కృష్ణ చిలువేరు సుధీర్, వెంకటేష్, నరేష్ పాల్గొన్నారు.

పవర్‌ప్లాంట్ ఉద్యోగాల్లో సానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి

- బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఉద్యోగ నియామకాల్లో స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బీఎస్పీ చెన్నూర్ నియోజవర్గ అధ్యక్షులు తుంగపిండి రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వేలాల గ్రామానికి చెందిన డేగ మహేష్‌కు మండల అధ్యక్షునిగా నియామక పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ సింగరేణి విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం వేలాది ఎకరాల భూమిని దారాదత్తం చేసిన పరిసర గ్రామాల వారికి ఉపాధి లేకుండా పోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. నియామకాల్లో స్థానికులు, నిర్వాసితులకు మొండి చేయిచూపించి స్థానికేతరులకు పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. వేలాల గ్రామం నుంచి డేగ మహేష్‌తో పాటు మరికొందరు



బీఎస్పీ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రధానకార్యదర్శి సైదల శ్రీనివాస్, చొప్పదండి అశోక్, సీనియర్ నాయకులు చిలువేరి రవీందర్, కన్నూరు కృష్ణ, మోతె కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

పత్తిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి



నవతెలంగాణ-తాండూర్

పత్తిలో సమయానుకూలంగా సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు పొందాలని బెల్లంపల్లి కేవీకే ప్రోగ్రాం డైరెక్టర్ శివ కృష్ణ తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి రాశి సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో బెల్లంపల్లి మండల పరిధిలోని మాలగురిజాల, కన్నెపల్లి మండలం పరిధిలోని చర్లపల్లి, ఎల్లరం గ్రామాలలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తున్న పత్తి పంటలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.కోట శివకృష్ణ మాట్లాడుతూ, పిందె రాలటం, వడలు తెగులు, తామర, లద్దె పురుగు సమస్యలను గుర్తించడం సమస్యలపైన ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పూత, పిందె రాలటం గమనించినప్పుడు 5 లీటర్ల నీటికి 1 మి.లీ ప్లానోఫిక్స్ కలిపి 10-15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలన్నారు. చీడ పీడల యాజమాన్య పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. క్షేత్ర పర్యటనలో కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి శాస్త్రవేత్తలు డా.తిరుపతి, నాగరాజు, యంగ్ ప్రొఫెషనల్ భరత్, రాశి కంపెనీ ప్రతినిధులు ఐలయ్య, సంతోష్ పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

నవతెలంగాణ-జైపూర్

ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సూచన మేరకు మంగళవారం మండల కేంద్రంలో నిరాహార దీక్ష చేపట్టారు. మండల అధ్యక్షులు రామగిరి రాముతో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడుతామని హామీ ఇచ్చి విస్మరించిందని అన్నారు. కేంద్రంలో అధికారాన్ని చేపట్టి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ వర్గీకరణకు చట్టబద్ధత లేకుండాపోయిందని పేర్కొన్నారు. ఈ నెల 22 వరకు నిర్వహించనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణ చేపడితే సరే లేదంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఓడించేందుకు ఎమ్మార్పీఎస్ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా



ఉపాధ్యక్షులు జలంపల్లి శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి నిట్టూరి ప్రశాంత్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్ల నాయకులు గాలిపల్లి సత్యనారాయణ మాదిగ, గ్రామ అధ్యక్షుడు రాకేష్ మాదిగ, జిల్లా నాయకులు తోకల సురేష్‌మాదిగ, రామగిరి అభిరామ్ మాదిగ, కళ్యాణ్, రాజు, నందు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహిళలు వైద్య సేవలను వినియోగించుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

- జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుబ్బారాయుడు

ప్రతి మంగళవారం మండల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఎనిమిది రకాల వైద్య సేవలను మహిళలు వినియోగించుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బారాయుడు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించరు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏఎన్ఎం, ఆశాలకు రివ్యూ మీటింగ్ నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు, 100 శాతం అయ్యే విధంగా, ఏఎన్సీ రిజిస్ట్రేషన్లు వంద శాతం అయ్యేలా చూడాలన్నరు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నరు. సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా వారికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అంతకు ముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐద్వా మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు పోతు విజయశంకర్ సందర్శించారు. మహిళలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ, సీహెచ్ఓ రమేష్, సుశీల, చంద్రలీల, రాంబాబు, ల్యాబ్ టెక్నీషియన్ సత్యం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-కోటపల్లి

మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇటీవల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-18 800 మీటర్ రన్నింగ్ పోటీల్లో బతుకమ్మ అనే విద్యార్థినికి ప్రథమ బహుమతి లభించింది. అలాగే 1500 మీటర్స్ రన్‌లో ఈ మెకు సెకండ్ విజేతగా నిలిచింది. అలాగే కృష్ణవేణి 400 మీటర్లు ప్రథమ బహుమతి, 800 మీటర్స్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి, హై జంప్‌లో రెండో బహుమతి సాధించింది. వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, పీఈటీ రాజయ్య, తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో రాణించాలని పాటలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, కేవీ రమణ సురేందర్, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరసనలు శాంతియుతంగా చేపట్టాలి

నవతెలంగాణ-తాండూర్

ప్రజలకు, ఉద్యోగ సంఘాలు రాజకీయ పార్టీలు తమ హక్కుల సాధన కోసం చేపట్టే నిరసన కార్యక్రమాలు శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా నిర్వహించుకోవాలని ఏసీబీ సదయ్య ప్రకటించారు. శాంతియుతంగా నిరసనలు తెలియ జేసే స్వేచ్ఛను మన భారత రాజ్యాంగం ఇచ్చిందని, ఇతరుల స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా కొన్ని పరిమితులను కూడా నిర్దేశించిందని తెలిపారు. రాస్తో రోకోలతో రోడ్ మొత్తం క్లోజ్ చేసి ధర్నా కార్యక్రమాలు చేపడితే రవాణా వ్యవస్థ స్తంభించి ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కొన్ని నిరసన కార్యక్రమాల్లో భాగంగా బొమ్మలను తయారు చేసి కాలాబేడుతున్నారని, ఇతర వ్యక్తుల మనస్థాపం చెందే విధంగా వ్యవహరించరాదన్నారు. సోషల్ మీడియా వేదికగా, అసభ్య కరమైన పదజాలం వాడడం మానవతా విలువలను దిగజారుస్తుందని తెలిపారు. ప్రభుత్వం నిర్మించిన ఎమ్మెల్యేలకు నిర్మించిన క్యాంపు ఆఫీస్ ముట్టడి పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు ఉద్యోగ సంఘలు తమ డిమాండ్ సాధన కోసం ప్రాంతీయతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టుకోవాలని సూచించారు. నిరసన కార్యక్రమాలు చేపట్టే ముందు పోలీసులకు తెలియజేస్తే తగిన బంధవస్తే ఏర్పాటలు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందస్తు చర్యలు భాగంగా బెల్లంపల్లి పోలీస్‌సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రల భద్రతల పరిరక్షణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు

టీం పంచముఖి ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ



నవతెలంగాణ-మందమర్రి

పర్యావరణ పరిరక్షణలో భాగంగా టీం పంచముఖి ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేసారు. వినాయక చవితిని పురస్కరించుకొని టీం పంచముఖి ఆధ్వర్యంలో సోమవారం పాలచెట్టు ప్రాంతంలోని శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద 200 మట్టి ప్రతిమలను మందమర్రి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా పట్టణ ప్రజలకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ మహేందర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆలయ అర్చకులు కష్ణ చైతన్య, టీం పంచముఖి ఆధ్వర్యంలో 200మట్టి ప్రతిమలను ప్రత్యేకంగా తయారు చేయించి భక్తులకు పంపిణీ చేసారన్నారు. మట్టి విగ్రహాలు పంపిణీ ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలనే సదుద్దేశ్యంతో కార్యక్రమాన్ని నిర్వహించిన టీం సభ్యులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ కూడా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేసి నిమజ్జనం చేసినచో పర్యావరణం కాలుష్యం అవ్వకుండా రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంతాచార్యులు, నలువల సమ్మయ్య, రేగుల శ్రీనివాస్, రాజురెడ్డి, కొల్లూరి కృష్ణ, రవితేజ, అవినాష్, అంజి, వికాస్, జగన్, అజయ్, సాయి తేజలు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్‌పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల బస్తిలోని పార్క్ పక్కనే గల పాడుబడిన షెడ్‌లో పేకాడుతున్న 4 గురు వ్యక్తులును పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌ఓ శంకరయ్య తెలిపారు పేకాడుతున్న దుర్గం రాజ్ కుమార్, కొమ్మెర చక్రపాణి, బొడ్డుల రాజయ్య, తోటపల్లి విక్రమ్ అని తెలిపారు. వారి వద్ద నుంచి రూ.14340, 4 సెల్ ఫోన్లు, 53 ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీన పరచుకున్నామని తెలిపారు.

మురుగు కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-జైపూర్

గ్రామ పంచాయతి పరిధిలో గల 6వ వార్డులో మురుగు కాలువ నిర్మాణం పనులు ప్రారంభించినట్లు స్థానిక మేడి రవి తెలిపారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సోమవారం స్థానిక మహిళలతో నిర్మాణం పనులు ప్రారంబించినట్లు తెలిపారు. మేడి అంకయ్య ఇంటి నుంచి రంగు రమేశ్ ఇంటి వరకు రూ.5 లక్షలతో పనులు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ చొరవతో స్థానిక జడ్పీటీసీ మేడి సునిత తిరుపతి జిల్లా పరిషత్ నిధులను మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
బుధవారం | సెప్టెంబర్ 20, 2023 | www.navatelangana.com

పోలీసులు క్రీడల్లోనూ రాణించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



పోలీసులు ఉద్యోగంతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సెపక్ తక్రాలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ పొట్ల గోపిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పంజాబ్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లాకు చెందిన గోపి రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ పెద్దన్న పాల్గొన్నారు.

మంత్రికి డ్రాగన్ ఫ్రూట్ అందజేసిన రైతు

నవతెలంగాణ-దిలావర్‌పూర్



డ్రాగన్ ఫ్రూట్ సాగు చేసిన రైతు కదం హరిపటేల్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులతో కలిసి రాష్ట్ర దేవాదాయ, న్యాయ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి డ్రాగన్ ఫ్రూట్‌ను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఆదర్శంగా నిలిచేలా నూతన పంట సాగు చేయడం అభినందనీయమని, ఈ పంటకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, ఇతర రైతులు కూడా డ్రాగన్ ఫ్రూట్ సాగు చేసి అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పార్దే అనిల్, కోడే నవీన్, దానే రవి, సప్పల రవి, కదం హరిపటేల్, కదం శివ పాల్గొన్నారు.

జాతీయ మహాసభల్లో ఉమ్మడి జిల్లా నాయకులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తమిళనాడు రాష్ట్రంలోని నమక్కాల్ జిల్లాలో జరుగుతున్న ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ్ మంచ్ జాతీయ మహాసభల్లో ఉమ్మడి జిల్లా నాయకులు హాజరయ్యారు. టీఏజీఎస్ నాయకులు పూసం సచిన్, తోడసం భీంరావ్, లంకారాఘవులు, తోడసం శంబు, ఏర్వెల్లి అశోక్ మాలశ్రీ బైరి సోమేష్ పాల్గొని జిల్లాలో ఆదివాసీల స్థితిగతులను తెలియజేశారు. ఈ సందర్భంగా 3 రోజుల పాటు జరిగే జాతీయ మహాసభల్లో దేశ వ్యాప్త ఆదివాసీల సమస్యలు, షెడ్యూల్ ప్రాంత హక్కులు, ఏజెన్సీ చట్టాల రక్షణ అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ తెలిపారు.

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు రాక జనాలు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం అధికారులు పట్టించుకోవడం లేదని మండలంలోని తాడిహత్నూర్ ఎస్సీ వాడలో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. నెల రోజు నుంచి నీరు రాకపోవడంతో అనేక కష్టాలు పడుతున్నామన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ నెల రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదన్నారు. ప్రభుత్వం ఇంటింటా మంచి నీటి అందించాలనే ఉద్దేశంతో కోట్ల రూపాయలతో మిషన్ భగీరథను ప్రారంభించిందన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు దొరకడం లేదని మండిపడ్డారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి తాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, శశాంక్ ఉన్నారు.

25 నుంచి సమస్యల పరిష్కారానికి ఆశాల సమ్మె

నవతెలంగాణ-నస్పూర్

సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్లు ఈనెల 25 నుంచి సమ్మె బాట చేపట్టనున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. సీఐటీయూ అనుబంధ సంఘం తెలంగాణ ఆశావర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయ సూపరిండెంట్‌కు సమ్మె నోటీస్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశాల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఆశాలకు స్థిర వేతనం రూ. 18వేలు ఇవ్వాలని, పీఫ్, ఈఎస్ఐ, రూ.10 లక్షల ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆశాలతో అదనపు పనులు అప్పగించవద్దన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో సమ్మెకు వేళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు ఎస్. సమ్మక్క, కవిత, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వలస కూలీలకు వైద్య పరీక్షలు

నవతెలంగాన-జైపూర్

మండలం కాసుకూర్ శివారు అటవీ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేస్తున్న వలస కూలీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కాసుకూర్ ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యులు కూలీలను పరీక్షించి మందులను అందించారు. రక్త నమూనలను సేకరించారు. కూలీలు స్వీయ రక్షణ జాగ్రత్తలు పాటించాలి డివిజన్ మేనేజర్ శ్రావణి, వైద్యులు కమలాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్‌మూర్తి, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి గుండేటి నాందేవ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జైనథ్

ఇటీవల అనారోగ్యంతో మండలంలోని గిమ్మ గ్రామానికి చెందిన మదాని నాగన్న(58) మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జోగు రామన్న బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. సోమవారం కుటుంబ సభ్యులను కలిసి నాగన్న చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని దైర్యం చెప్పారు.

బేల: మండలంలోని కార గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లక్ష్మీబాయి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట గ్రంథాలయ సంస్థ చైర్మన్ రౌత్ మనోహర్, రోకండ్ల రమేష్, మండల బీఆర్ఎస్ నాయకులున్నారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-తలమడుగు

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆదిలాబాద్ రూరల్ సీఐ సైదారావు తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో గణేష్ మండపాల నిర్వహకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వాహకులు గణపతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. విద్యుత్తు శాఖ అనుమతితోనే కరెంటు పొందాలన్నారు. డీజేకు పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. పెద్ద సౌండ్ కారణంగా గుండె జబ్బు రోగులు, గర్భిణీలు, చిన్నారులకు ఇబ్బందులు కలిగుతాయన్నారు. నిబంధనలు పాటింటిస్తూ ఉత్సవాలను ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తలమడుగు, లచ్చంపూర్ సర్పంచులు కళ్లెం కరుణాకర్ రెడ్డి, గంగమ్మ రాజేశ్వర్, ఎస్సై ధనశ్రీ, ఏఎస్సై సురేందర్, కానిస్టేబుళ్లు రామ్‌రెడ్డి, గంగన్న, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు వాలీబాల్ నెట్ అందజేత

నవతెలంగాణ-బెజ్జూర్

మండలకేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన వాలీబాల్ క్రీడాకారులకు నేడు గ్రామ పంచాయతీ బీఎస్పీ పార్టీ, సర్పంచ్ అన్సార్ హుస్సేన్ వాలీబాల్, నెట్‌ను క్రీడాకారులకు క్రీడా మైదానానికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, మాజీ సర్పంచ్ ఎల్కారి రమేష్, సూర్ల ఇస్తారి, ఖాజామియ్య, సల్మాన్‌ఖాన్, పాకాల బిచ్చయ్య, కుమ్మరి పోశం, చునత్కర్ వాసుదేవ్, గాండ్ల మల్లేష్, గుమ్ముల కార్తీక్, కళ్యాణ్, కిరణ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-తలమడుగు

అంగన్‌వాడీల సమస్యల పరిష్కరంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ నాయకులు లింగాల చిన్నన్న అన్నారు. సమ్మెలో భాగంగా మంగళవారం సుంకిడిలో అంతర్రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోరెతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, మంజుల, జ్యోతి, కళావతి, రమణ, శోభ, పాల్గొన్నారు..

- అంతర్రాష్ట్ర రహదారిపై అంగన్‌వాడీల రాస్తారోకో

దిలావర్‌పూర్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు మంగళవారం బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ తక్కల రమణ రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యకుడు వీరేష్ కుమార్ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు రూ.26 వేల వేతనంతో పాటు ఉద్యోగ భద్రత, ఇతర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు మహేశ్వర్ రెడ్డి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యం చంద్రకాంత్, పల్లె సుధాకర్ రెడ్డి, గంగారెడ్డి, నర్సారెడ్డి, దనే నర్సయ్య, నిరంజన్ రెడ్డి, మంద మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, కోడె ముత్యం, మూరేష్ పాల్గొన్నారు.



తలమడుగు



దిలావర్‌పూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్

నవతెలంగాణ-హాజీపూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల ఎంఈఓకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టె నిర్వాహకుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. సమస్యలపై ఆందోళన, పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వంలో చలనం లేదన్నారు. పెంచిన వేతనాలు కూడా అందించడం లేదన్నారు. రోజురోజుకి నిత్యావసర సరుకులు, కూరగాయలు ధరలు పెరుగుతున్నాయని, ప్రభుత్వం ఇచ్చే బిల్లులు సరిపోవడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెరిగిన వేతనాలు, పెండింగ్ ఏరియర్స్ చెల్లించాలనీ డిమాండ్ చేశారు. పెరిగిన ధరలను అనుగుణంగా మెనూ చార్జీలు, కొత్త మెనూకి బడ్జెట్ పెంచాలన్నారు. కోడి గుడ్డును ప్రభుత్వమే సరఫరా చేయాలని, పీఫ్, ఈఎస్ఐ,



ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలన్నారు. సెప్టెంబర్ 27లోపు తమ సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఈనెల 28 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రఫియా, పద్మ, అనసూర్య, అంజలి, సునీత, రమేష్, తిరుపతి, దుర్గమ్మ పాల్గొన్నారు.

నిలిచిన రోడ్డు వెడల్పు తవ్వకం పనులు



నవతెలంగాణ-ఖానాపూర్ టౌన్

పట్టణంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులకు సంబంధించి ఇరువైపుల తవ్వుతున్న మొరం తరలింపులో గందరగోళ పరిస్థితి నెలకొంది. రోడ్డు తవ్వకంలో వెళ్తున్న మొరం మట్టిని సదరు కాంట్రాక్టర్ ఓ కౌన్సిలర్ చేనులోకి తరలించడం వివాదనికి కారణమైంది. ఈ క్రమంలో రోడ్డు వెడల్పు పనులపై సోమవారం పలువురు కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆపేశారు. పలు వార్డుల్లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లపై పోయాల్సిన మొరం మట్టిని ఓ కౌన్సిలర్ తర్లాపాడ్ ప్రాంతంలో ఉన్న తన చేనులోకి తరలిస్తుండటం విమర్శలకు దారి తీసింది. పట్టణంలోని రోడ్డు వెడల్పు పనుల్లో తవ్వగా వెళ్తున్న మోరం మట్టిని ప్రజలకు ఉపయోగపడేలా వార్డుల్లో పోయాలని, నాయకులు, ప్రైవేట్ వ్యక్తుల స్థలాల్లో పోస్తే ఊరుకోమని 4వ వార్డు కౌన్సిలర్ నాయిని స్రవంతి సంతోష్ హెచ్చరించారు.

కాంట్రాక్టర్ దంపు చేసుకుంటున్నాడు..

ఈ విషయమై కమిషనర్ మనోహర్‌ను వివరణ కొరగా రోడ్డు వెడల్పు పనులు చేస్తున్న కాంట్రాక్టర్ మొరం మట్టిని తనకు అనువైన స్థలంలో డంప్ చేసుకుంటున్నాడన్నారు. నాయకుల స్థలంలో నిల్వ చేసుకుంటే తప్పే అవుతుందని, రోడ్డు వెడల్పు పనుల్లో ఏమైనా తేడా ఉంటే చర్యలుంటాయన్నారు. మొరం మట్టిని డంప్ చేసుకోవడం కాంట్రాక్టర్‌కు సంబంధించిన అంశమని, ఏ వార్డులోనైన అవసరం అయితే అక్కడ వేయడం జరుగుతుందన్నారు.

చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి

- కలెక్టర్ బొర్కడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సమస్యలను సామరస్యంగా, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. మంగళవారం సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం, రవాణా శాఖ అధికారులు, లారీ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ పోర్టర్లు, సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యం సమస్యలపై చర్చించుకుని సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా పరిశ్రమ భవిష్యత్తు, లారీ అసోసియేషన్ సమస్యలపై ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసికట్టుగా ఉండి సమస్యలను చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి



గంధం లక్ష్మీ, సిర్పూర్ పేపర్ మిల్లు ప్రతినిధులు, లారీ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు దోహదం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు దోహదపడతాయని జిల్లా ఎస్పీ డి ఉదయ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం గోపాలకష్ణ మఠంలో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని ప్రజలకు గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణాన్ని హనీ కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులు మట్టి వినాయకులను ప్రతిష్టించాలని సూచించారు. జిల్లా ప్రజలకు వినాయక చవితి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, డాక్టర్ వజే, డీఎండబ్ల్యూవో రమేష్ రాథోడ్, సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఇంట్లో గణేష్ వేడుకలు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ ఆయన నివాసంలో సోమవారం కుటుంబీకులతో కలిసి వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో వినాయకున్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాల జిల్లా ప్రజలకు సూచిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నార్నూర్: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం వినాయక చవితి సందర్భంగా గణనాథులను ప్రతిష్టించి పూజలు చేశారు. మండలంలోని జామడ ఆశ్రమ బాలికల పాఠశాలలో భోప్పాయి చెట్టుపై భోప్పాయి గణనాథుని రూపంలో వెలసిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెహ్రూ, విద్యార్థినులు ప్రత్యేక పూజలు చేశారు.

దిలావర్‌పూర్ : ప్రకృతి పరిరక్షణకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సలహా మేరకు అల్లోల దివ్యారెడ్డి ఆధ్వర్యంలో గోమయ గణపతి అందించడం గొప్ప కార్యమని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సప్పల రవి కొనియాడారు. మండలాని 1400, దిలావర్‌పూర్ గ్రామానికి 400 గోమయ గణపతి విగ్రహాలు, విజేత స్కూల్, కస్తూర్బా పాఠశాలకు ప్రత్యక విగ్రహాలను ఐకేరెడ్డి ఫౌండేషన్ ద్వార అందించడాన్ని స్వాగతిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

కుభీర్ : భక్తి శ్రద్దలతో ఇళ్లలో ఒక్క రోజు పూజలు అందుకున్న వినాయకులు నిమజ్జనానికి తరలివెళ్లాయి. మంగళవారం మండలంలోని కుప్టి గ్రామంలో ప్రతిష్టించిన వినాయకున్ని మంగళవారం సర్పంచ్ గంగాబాయి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రమేష్, కుభీర్ ఎస్సై షరీఫ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యక వాహనంలో వినాయకున్ని ఉంచి నిమజ్జనానికి తరలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

చింతలమానేపల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా వివిధ గ్రామాల్లో సోమవారం వినాయక విగ్రహాలను భక్తిశ్రద్ధల నడుమ ప్రతిష్టించారు. తొమ్మి రోజుల పాటు గణపతి భక్తు పూజలు అందుకోనుండగా.. మండపల నిర్వాహకులు భారీ సెట్టింగులను ఏర్పాటు చేశారు.

బెజ్జూర్ : మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా సోమవారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షకు ప్రతి ఒక్కరు మట్టి గణపతులను ప్రతిష్టించాలని సంఘం అధ్యక్షుడు సామల తిరుపతి, ప్రధాన కార్యదర్శి కనికుట్ల వెంకటేశ్ కోరారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-భైంసా

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ బౌద్ధ మహాసభ ఉత్తర తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ గడపాలే డిమాండ్ చేశారు. మంగళవారం భైంసా మహాసభ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లా మామడ మండలం దిమ్మదుర్తి గ్రామంలో బాబాసాహెబ్ విగ్రహాన్ని ధ్వంసం చేశారన్నారు. మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి శిక్షించాలన్నారు. ఇలావంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎక్సైజ్ అధికారుల ముమ్మర తనిఖీలు



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఎక్సైజ్ అధికారులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎక్సైజ్ ఎస్సై రమేష్ మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మహారాష్ట్ర నుంచి అక్రమ మద్యం రవాణాను అరికట్టేందుకు తనిఖీలు చేశామన్నారు. అక్రమంగా మద్యాన్ని తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గతంలో కేసులు నమోదైన ఐదుగురిని తహసీల్దార్ శ్రీదేవి ఎదుట బైండోవర్ చేశామన్నారు.

క్షయ బాధితులకు పోషకాహార కిట్ల అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



క్షయ బాధితులకు పోషకాహారం అందించడానికి దాతలు ముందుకు రావాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ కోరారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా డీఎంహెచ్‌ఓ నిక్షయమిత్రలు మంగళవారం పలువురు క్షయ బాధితులకు పోషకాహార కిట్లను అందజేశారు. బాధితులకు ఆరు నెలల పాటు పోషకాహార కిట్లను అందజేస్తామన్నారు. టీబీ లక్షణాలు ఉంటే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బాధితులు బలవర్థక ఆహారం చేసుకుంటే తొందరగా వ్యాధి నయమవుతుందన్నారు. కార్యక్రమంలో క్షయ నివారణ అధికారి శ్రీకాంత్, బండారి కృష్ణ, నవీద్ పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా బీఎంఎస్ నాయకులు

నవతెలంగాణ-నస్పూర్

కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపిఎఫ్ భవిష్యనిధి)ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి, జేబీసీసీఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఏటీకేఎంఎస్ కోశాధికారి ఆశిష్ మూర్తిను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య తెలిపారు. బొగ్గుగని కార్మికులకు మెరుగైన చారిత్రాత్మకమైన ఒప్పందం మినిమం గ్యారెంటెడ్ బెనిఫిట్ 19శాతం, కోల్డ్ ఫీల్డ్ అలవెన్స్ 5శాతం, అలవెన్సులు 25శాతం, 23 నెలల 11వ వేజ్ బోర్డ్ ఏరియర్స్ సాధించడంలో కీలక భూమిక పోషించారన్నారు. బీఎంఎస్, సింగరేణి తరపున ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు. బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ గత ప్రభుత్వ పాలనలో అనేక ఆర్థిక కుంభకోణాలు, దుబారా ఖర్చులు, భవిష్య నిధి నిలువలు తెలియజేయకుండా వినియోగించారని ఆరోపించారు. అవిశ్రాంత పోరాటంతో దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (డీహెచ్ఎఫ్ఎల్) సంస్థ నుండి సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డుకు జమ చేయించారన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-సిరికొండ

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యులు ప్రతాప్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పోచంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్(కె) గ్రామంలో వైద్య



శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులను, గర్భిణులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిట్టబొంగరం పీహెచ్‌సీ సిబ్బంది గంగమ్మ, విజయ్ కుమార్, నిర్మల, శ్యామల పాల్గొన్నారు.

గుండె పోటుతో రైతు మృతి

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని పార్డి(బి) గ్రామానికి చెందిన దుగ్గే గంగారాం(55) రైతు మంగళవారం గుండె పోటుతో మృతి చెందాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో ఇంటి నుంచి భోజనం చేసి తనకున్న వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి వ్యవసాయ క్షేత్రంలో పత్తి పంటలో ఎద్దులతో దుగ్గే గంగారాం మరో వ్యక్తి ఇద్దరు కలిసి పత్తిలో గుంటుకు కొడుతుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో వెంటనే కింద పడిపోవడంతో అక్కడున్న వ్యక్తి చూసేసరికి ఎలాంటి స్పందన లేకపోవడంతో అక్కడే మృతి చెందినట్టు వారు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులకు తేలడంతో వారు వచ్చి చూసి వారి రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. కండ్లముందే తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి వస్తానని భార్యకు చెప్పిన గంగారాం తిరిగిరానిలోకానికి వెళ్లిపోయావ అని కంటతడిపెట్టింది.

ఇంటింటికీ పార్టీ గ్యారెంటీలను తీసుకెళ్లాలి

- సీడబ్ల్యూసీ సభ్యుడు గణేష్ గోదియాల్



ఉట్నూర్

నవతెలంగాణ-ఉట్నూర్

కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ ఇటీవల హైదరాబాద్‌లో ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారేంటి హామీలను నియోజకవర్గంలో ప్రతి ఇంటింటికీ పార్టీ కార్యకర్తలు తీసుకెళ్లాలని సీడబ్ల్యూసీ సభ్యుడు, ఉత్తరాఖండ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే గణేష్ గోదియాల్ సూచించారు. సోమవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి, ఉట్నూర్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని, గ్యారెంటీ ప్లకార్డులను విడుదల చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ హామిలిచ్చి విస్మరించిన విషయంతో పాటుగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే విధంగా ఆరు గ్యారెంటీ హామీలపై ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం కోసం పార్టీ తీసుకోనే కార్యక్రమాలను వివరించాలని అన్నారు. అంతకుముందు పట్టణంలో మహనీయుల విగ్రహాలకు నివాళులర్పించారు. ఆయన వెంట టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు వెడ్మ బొజ్జు, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యురాలు చారులత రాథోడ్, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భరత్ చౌహన్, నాయకులు సునీల్ జాదవ్, చంద్రశేఖర్, శ్రావణ్ నాయక్, బక్షి నాయక్, రామ్ కిషన్ నాయక్, పెందూర్ ప్రభాకర్, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

ఇచ్చోడ : తుక్కుగుడాలో జరిగిన విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ కార్డులను ప్రతి గడపగడపకు అందజేయాలని కర్ణాటక ఎమ్మెల్సీ రాథోడ్ ప్రకాష్ సూచించారు. సోమవారం మండలంలోని చించొలి, మెడిగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన గడపగడపకు గ్యారంటీ కార్డులను అందిస్తూ వాటిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రతి అర్హులైన లబ్ధిదారులందరికీ ఆరు గ్యారంటీ హామీలు గృహజ్యోతి, ఆరోగ్యజ్యోతి, యువవికాసం, గృహలక్ష్మీ చేయూత లాంటి పథకాలను అమలు చేయన్నున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ చెప్పింది చేస్తోందని, చేసేదే చెపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమూద్‌ఖాన్, ఏఐసీసీ కార్యదర్శి డా.నరేష్ జాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్, డీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్, కాంగ్రెస్ జిల్లా చైర్మెన్ ఆడే గజేందర్, జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ చైర్మెన్ డా.వన్నెల అశోక్, టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంరం కొటేశ్వర్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు జాదవ్ వసంత్‌రావ్, సీనియర్ నాయకురాలు రాథోడ్ పార్వతి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మెన్ బూర్గుల మల్లేష్ పాల్గొన్నారు.



ఖానాపూర్



ఇచ్చోడ

ఖానాపూర్ : ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంతో బలంగా ఉందని ఏఐసీసీ మాజీ సభ్యులు, ఎమ్మెల్యే గణేష్ గోదియాల్ అన్నారు. సోమవారం ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేసే విధంగా, అందరూ ఐక్యతతో పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ టికెట్ కోసం ఇంత మంది అభ్యర్థులు పోటీ పడటం హర్షనీయమని అన్నారు. పార్టీ బలోపేతానికి అధిష్టానం విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బలంగా ఉందన్నారు. హైదరాబాద్ నుంచి వస్తున్న క్రమంలో ఒక హోటల్లో ఒక మహిళను ప్రశ్నించగా, తాను కాంగ్రెస్‌కే ఓటు వేస్తానని కాంగ్రెస్ ఇచ్చినహామీలు కచ్చితంగా నెరవేరుస్తుందని పేర్కొందని అన్నారు. అబద్ధాల బీఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి, కార్యకర్తలు, నాయకులు, టికెట్ ఆశించే అభ్యర్థులు పాల్గొన్నారు.

గణనాథ మా సమస్యలు ఆలకించు



నవతెలంగాణ-బాసర

రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు తమ సమస్యల సాధన కోసం పోరుబాట పట్టారు. మంగళవారం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన సమ్మె 9వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో మండల కేంద్రానికి చెందిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు రవీంద్రపూర్‌లో కొలువుదీరిన సార్వజనిక్ గణనాథునికి తమ సమస్యల చిట్టాను అందించి వేడుకున్నారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించకపోవడంతో చేసేదేమీ లేక వినాయకుడికి సమస్యల వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ప్రేమలత, లక్ష్మి, అరుణ, సరోజ, రజియా, సఖిన, షాహీన్ సుల్తానా పాల్గొన్నారు.

బాసర : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం గణనాథులు కొలువుదీరాయి. భాజా భజంత్రీలు, డీజే పాటలతో ప్రత్యేక వాహనాలలో గణనాథులను ఊరేగింపుగా తీసుకువెళ్లి మండపాలలో గణనాథులకు ప్రత్యేక పూజలు చేసి ప్రతిష్ఠించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న బుర్ర గణేష్ కాలనీవాసులు ఈ సంవత్సరం కూడా మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా పలువురు మట్టి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు.

కుభీర్ : మండల కేంద్రంతో పాటు పార్డి(బి) సొనారి, పల్సి గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం గణేష్ విగ్రహాలకు వేద పండితులతో ప్రత్యేక పూజలు చేసి గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. దీంతో మండలంలో ఉన్న ఆయా గ్రామాల్లో 9రోజుల పాటు గణనాథులు నవరాత్రులు నిర్వహిస్తారు. పార్డి(బి), పల్సి, సిరిపెల్లి గ్రామంలో కర్ర వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు.

గోదావరిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

నవతెలంగాణ-బాసర

గోదావరినదిలో దూకి వృద్దురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కిర్గుల్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై గణేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం కిర్గుల్ గ్రామానికి చెందిన రాజవ్వ (50) మతిస్థిమితం లేక గోదావరి నది బ్రిడ్జిపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. నదిలో నుంచి మృతదేహన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఆస్పత్రికి తరలించారు. మృతురాలి కుమారుని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

భజరంగ్ దళ్ యూత్ సభ్యులు బీజేపీలో చేరిక

నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంలోని బజరంగ్ దళ్ యూత్ అధ్యక్షులు ఆర్మూర్ సాయి కుమార్, అరె శ్యామ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు కరిపే విలాస్, నాయకులు సామల వీరయ్య, గుంటుకు నవీన్, మహేష్‌రెడ్డి, సాహెబ్ రావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలి

నవతెలంగాణ-భీమిని

కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని అపుడే మంచి ఫలితాలు వస్తాయని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్టి వెంకట కృష్ణ అన్నారు. మంగళవారం బూత్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ అధ్యక్షుడు బూత్ స్థాయిలో బలంగా ఉంటేనే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకుంటామని అన్నారు. అందుకు అనుగుణంగా బూత్‌స్థాయి కార్యకర్తలు, బూత్ అధ్యక్షుడు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను తయారు చేయాలని అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ సంతోష్ మాట్లాడుతూ మండలంలో కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేయాలని ఏ కష్టానికైనా వారికి మేము తోడుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండలాధ్యక్షుడు సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ రేవెల్లి రాజలింగు, జిల్లా కార్యవర్గ సభ్యులు సబ్బని రాజనర్సు, మండల ప్రధాన కార్యదర్శి ముత్యం పురుషోత్తంగౌడ్, పోతురాజుల శంకర్ పాల్గొన్నారు

జీపీ భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మావల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు మంగళవారం డీపీఓ శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని అన్నారు. ఇంటి పన్నులు వసూలు ఈనెలాఖరులోగా 50శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో కరెంట్ బిల్లు ఎప్పటికప్పుడు కట్టేయాలని అన్నారు. సోక్‌పిట్ నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రతిరోజు ఉదయం 7 గంటలకు గ్రామంలో ఉండాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. మురికి కాలువలు శుభ్రపరచాలన్నారు. తడి, పొడి చెత్త తీసి ఎరువులు తయారు చేయాలన్నారు. అదిలాబాద్ మండలానికి 20 జీపీ భవనాలు మంజూరు అయ్యాయని అన్నారు. వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి నివేదికలు తయారు చేసి జీపీ డీపీ 2024-25 సంవత్సరానికి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యమ్రంలో డీపీఎం శ్రావణ్, ఎంపీడీఓ లక్ష్మీకాంత్. ఎంపీఓలు లక్ష్మణ్, ఆనంద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముఖ గుర్తింపు హాజరు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో డీఎస్ఏఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రణీత ఆదేశించారు. ఆమె మంగళవారం మండల కేంద్రంలోని ఉర్దూ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, లక్కారంలోని ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ముఖచిత్రాల నమోదు గుర్తింపుపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట సెక్టోరల్ అధికారి నారాయణ, ఎంఈఓ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన నారాయణ

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



మావల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీజీహెచ్‌ఎం. దారట్ల రమేష్ పదవీ విరమణ పొందిన తర్వాత ఖాళీగా ఉన్న గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టు ఆర్.నారాయణతో మంగళవారం భర్తీ అయ్యింది. ఐదు సంవత్సరాలుగా ఎఫ్ఏసీ హెచ్‌ఎంగా ఉన్న పి.నాగేందర్, ఆర్. నారాయణకు హెచ్‌ఎంగా బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు చేపట్టిన ఆయనను పాఠశాల సిబ్బంది. పి. నాగేందర్, సీహెచ్. రమేష్‌బాబు, ప్రవీణ్ కుమార్, ప్రతాప్, ఖయ్యూం, రవీందర్ శాలువాతో సన్మానించి, స్వాగతం పలికారు.

మాజీ డిప్యూటీ స్పీకర్ అయిండ్ల భీంరెడ్డి సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ డిప్యూటి స్పీకర్ అయిండ్ల భీంరెడ్డి సేవలు మరువలేనవని పలువురు వక్తలు అన్నారు. మంళవారం మాజీ డిప్యూటీ స్పీకర్ భీంరెడ్డి వర్ధంతిని ఆయన స్వగ్రామం అయన లక్ష్మణచాంద మండలంలోని మునిపెల్లి, మల్లాపూర్ గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా పలువురు మాట్లాడుతూ నిర్మల్ ఎమ్మెల్యేగా నిర్మల్ నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధిని కొనియాడారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మండల వ్యవస్థ ఏర్పడినపుడు ఆయన కీలకపాత్ర నిర్వహించారని గుర్తు చేసుకున్నారు. నియోజకవర్గ వ్యాపితంగా ఇండ్ల స్తలాలు కేటాయించడంలోను, పేదలకు వ్యవసాయభూములను పంపిణీ చేయటంలోను ముఖ్య భూమిక పోషించాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు, నాయకులు అయిండ్ల భూపాల్‌రెడ్డి, కుమార్తె ప్రముఖ స్త్రీవైద్య నిపుణురాలు అయిండ్ల స్వర్ణారెడ్డి, మల్లాపూర్ సర్పంచ్ అడిచెర్ల రవి కుమార్, మునిపెల్లి సర్పంచ్ కమల్‌కోట పద్మ వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రాల లింగారెడ్డి, ఉపసర్పంచ్ రాంపెల్లి రమేశ్, మాజీ సర్పంచ్ సయ్యద్, మేడిపెల్లి గంగాధర్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-తాంసి

గణేష్ చవితి పురస్కరించుకొని గ్రామాల్లో, పట్టణాల్లో, గణేష్ విగ్రహాలను ప్రతిష్టించుకొని ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని రూరర్ సీఐ సైదరావు ఉత్సవ కమిటీ సభ్యులకు, గ్రామ సర్పంచులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మండలానికి చెందిన అన్ని గ్రామాల గణేష్ నిర్వాహక కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నిమజ్జనం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను సంతోషంగా నిర్వహించుకోవాలని అన్నారు. కానీ గొడవలు పక్షులకు తావు ఇవ్వద్దన్నారు. నిమజ్జనం సమయంలో డీజేలను వాడకపోవడం మంచిది ఈసారి మూడు బాక్సులను మాత్రమే అనుమతి ఉందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాను సారంగా మూడు బాక్సులు మాత్రమే అమర్చుకోవాలని, డీజేలు పెట్టుకోవడం పోలీసుల అనుమతి తీసుకోవాలని అన్నారు. నిమజ్జన సమయంలో బందోబస్తికి వచ్చిన పోలీసులకు సహకరించాలని, గొడవలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. నిమజ్జన తేదీలను పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రశాంత వాతావరణం పండుగ నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివరాం, సర్పంచులు స్వప్నరత్న ప్రకాష్, గజానన్, వెంకన్న, సదానందం, గణేష్ నిర్వహణ యువజన సంఘం సభ్యులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బాసర : వినాయక చవితి పండుగను శాంతియుతంగా నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ముధోల్ సీఐ వినోద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జ్ఞాన సరస్వతి కళ్యాణ మండపంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సీఐ వినోద్ రెడ్డి మాట్లాడుతూ వినాయక నవరాత్రులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా కమిటీ నిర్వాహకులు చర్యలు చేపట్టాలని, అధిక సౌండ్ కలిగించే డీజేలకు అనుమతి లేదని సీఐ తెలిపారు. ఎస్సై గణేష్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను నిర్వహించుకోవాలని, అన్నారు. సర్పంచి లక్ష్మణరావు మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా రహదారుల మరమ్మతులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నర్సింగ్‌రావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ అధికారి లక్ష్మణ్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ పటేల్, మండల పరిధిలోని వినాయక మండపాల కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

22న అడెల్లి పోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని సుప్రసిద్ధ అడెల్లి శ్రీమహా పోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు ఈనెల 22న నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్‌చార్జి కార్యనిర్వహణ అధికారి రంగు రవి కిషన్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొఆన్నరు. ఉదయం 10గంటలకు ఆలయ ప్రాంగణంలో హుండీ లెక్కింపు ఉంటుందని వెల్లడించారు.

డీజేలు వాడితే కఠినమైన చర్యలు తప్పవు



నవతెలంగాణ-కోటపల్లి

వినాయక చవితి ఉత్సవాలలో డీజేలను వాడినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ హెచ్చరించారు. మంగళవారం కోటపల్లి మండలంలోని డీజే నిర్వాహకులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. డీజే వాడటం వల్ల హార్ట్ ఎటాక్ ఉన్నవారికి ప్రజలకు హాని కలుగుతుందని తమ అనుమతి లేకుండా ఎవరైనా డీజేను వాడినట్లయితే శిక్ష అనుభవిస్తారని అన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా డీజే నిర్వాహకులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో కొలువుదీరిన గణానాథుడు.

నవతెలంగాణ-జన్నారం

వినాయక చవితి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఉత్సవ కమిటీ సభ్యులు, ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆర్యవైశ్య సంఘం, వర్తక సంఘం, గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అక్కడ కొలువుదీరిన గణేశున్ని మహిళలు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.

23న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-తాండూర్

ఈ నెల 23న శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలాధ్యక్షులు పూసాల ప్రణయ్ కుమార్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

మహిళా బిల్లుపై హర్షం

నవతెలంగాణ-తాండూర్

నరేంద్ర మోడీ ప్రభుత్వం కేబినెట్ మహిళా బిల్లు ఆమోదించడం హర్షించదగ్గ విషయం బీజేపీ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఎఫ్‌సీఐ బోర్డు మెంబర్ పులి గాని తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళల పట్ల బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. భేటీ బచావో బేటి పడావో త్రిబుల్ తలాక్ నిషేధించిన బీజేపీ ప్రభుత్వం మహిళా బిల్లు ప్రవేశపెట్టి భారత దేశంలో ఉన్నటువంటి అన్ని రకాల మహిళలకు న్యాయం జరిగేలా ప్రయత్నిస్తున్నదని తెలిపారు.

భక్తి ప్రపత్తుల నడుమ వినాయక నిమజ్జనం



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

వినాయక చవితి పర్వదినం సందర్బంగా తమ ఇష్టదైవం బొజ్జ గణపయ్యలను ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజించిన భక్తజనం అంతే భక్తితో నిమజ్జనం చేపట్టారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చాందా(టి) సమీపంలోని చెరువు వద్ద నిమజ్జనంతో సందడి నెలకొంది. తమ ఇళ్ల నుంచి లంబోదరుడిని వాగు వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. వాగు ఒడ్డున ప్రత్యక పూజలు చ ఏసి పోయిరావయ్య బొజ్జగణపయ్య అంటూ నీటిలో నిమజ్జనం చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి విగ్రహాలను తీసుకువచ్చిన చిన్నారులు వాగు ఒడ్డున గణేష్ మహారాజ్‌కి జై అంటూ భక్తి ప్రపత్తులను చాటుతూ సందడి చేశారు. వెదురు ప్లేట్లపై అల్లిన గోదుమ మొలకలు, గౌరీదేవికి వాగు ఒడ్డున పూజలు చేసి నీటిలో నిమజ్జనం చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

నేడు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, ఎంపీడీఓ శేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై సమావేశం విజయవంతం చేయాలని కోరారు.